
## రహదారుల పనుల్లో నాణ్యత లేకుంటే అధికారులపై చర్యలు



కోదాడ శాసనసభ్యురాలు నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

16లో...



# నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

సోమవారం 10, జూన్ 2024 | 16 పేజీలు


# ఫీజుల భారం






**కార్పొరేట్ పాఠశాలలు తెగ పిండేస్తున్నారు**

**ఖర్చుల మాసం వచ్చేసింది**

**తల్లిదండ్రుల్లో మొదలైన ఆందోళన**

**చదువుల కోసం అప్పుల వేట**


**వ్యవసాయ కుటుంబాలకు చదువుతో పాటు సాగు పెట్టుబడి**

**కార్పొరేట్ బడుల్లో భారీగా ఫీజుల పెంపు**

**భారంగా మారిన స్కూల్ ఫీజుల భారం**

**బెంబేలెత్తిపోతున్న విద్యార్థుల**

నల్గొండ అర్బన్, ప్రభాతవార్త : వేసవి సెలవులు ముగియనున్నాయి. ఆటా పాటల్లో మునిగిన విద్యార్థులు ఇక బడిబాట పట్టనున్నారు. ఈ నెల 12వ తేదీన పాఠశాలలు తెరుచుకోనుండడంతో తల్లిదండ్రుల్లో టెన్షన్ మొదలైంది. వ్యవసాయ పెట్టుబడుల కాలం కావడంతో ఆయా వర్గాలు అమ్మో జూన్ మాసం అంటున్నారు. ఇప్పుడిప్పుడే తొలకరి వర్షాలు కురియడం ... ఇదే సమయంలో ఎరువులు, విత్తనాలు కొనుగోలుకు పెట్టుబడి ... ఇదే సమయంలో పిల్లలను బడుల్లో చేర్పించడం, పిల్లల ఫీజులు, పుస్తకాలు, డ్రెస్సులు, ఇతర సామాగ్రి కొనుగోలు వంటి విషయాల్లో ఆందోళనతో ఉన్నారు. ఇద్దరు, ముగ్గురు పిల్లలు ఉన్న తల్లిదండ్రులు చదువుల ఖర్చుల లెక్కలేసుకుంటున్నారు.



2 లో..



## కాగితాల్లో లెక్కలు .. కనిపించని మొక్కలు

తరిగిపోతున్న కోట్లాదిరూపాయల ప్రజాధనం

లక్ష్యం గణం ... నిర్వహణలో అలసత్వం

నీరు గారిపోతున్న హరితహారం

అధికారుల పర్యవేక్షణ లోపం

9లో...



2 లో..

# పకడ్బందీగా గ్రూప్ I పరీక్ష

ప్రభాతవార్త, సూర్యాపేట: సూర్యాపేట, నల్లగొండ జిల్లా కేంద్రాల్లో ఆదివారం గ్రూప్ 1 ప్రిలిమనరీ పరీక్ష పకడ్బందీగా నిర్వహించారు. పరీక్షా కేంద్రాల వద్ద గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. అభ్యర్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకునేలా ఆయా ప్రాంతాల నుంచి బస్సు సౌకర్యాలను కల్పించారు. సూర్యాపేటలోని 32 పరీక్షా కేంద్రాల్లో 9725 మంది అభ్యర్థులకుగాను 7734 మంది అభ్యర్థులు హాజరయ్యారు. 1991 మంది అభ్యర్థులు గైర్హాజరయ్యారు. 79.53 శాతం నమోదయింది.

**సూర్యాపేటలో 7734 మంది అభ్యర్థులు హాజరు**

**నల్లగొండలో 13,616 మంది అభ్యర్థులు హాజరు**

**పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్లు వెంకట్రావు, హరి చందన**

**కేంద్రాల వద్ద గట్టి బందోబస్తు**

# ఫీజుల భారం

మొదటి పేజీ తరువాయి

ప్రైవేటు పాఠశాలలు, కార్పొరేట్ స్కూళ్ళలో, కళాశాలలో అడ్డూ అదుపు లేకుండా పెరిగిన ఫీజులను చూసి జడుసుకుంటున్నారు. విద్యార్థులకు ఫీజు, మరోవైపు సాగు ఖర్చులతో ముడిపడిన ఈ నెలను నెట్టుకు వచ్చేందుకు ఇబ్బందులు తప్పవంటున్నారు ఆయా వర్గాల ప్రజలు.

### పెంచేస్తున్న ఫీజులు

జిల్లాలో ప్రతీ ఏడాది ప్రైవేటు పాఠశాలల్లో ఏదో కొత్తదనమంటూ ఫీజులను పెంచేస్తున్నారు. పాఠశాలల మధ్య ఎంత పోటీ ఏర్పడుతున్నా ఫీజుల విషంలో మాత్రం అందరూ కఠినంగానే వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో వసతులు కల్పించకపోవడం, ఉపాధ్యాయుల కొరత తీర్చకపోవడం వంటి కారణాలతో పాటు కొందరు ఉపాధ్యాయులు మొక్కుబడిగా విధులు నిర్వహిస్తున్నారు. మరికొంతమంది ఉపాధ్యాయులు రియల్ ఎస్టేట్, చిట్టీల పాటలు వంటి ఇతర వ్యాపారాలు చేసుకుంటున్నారు. పేదవారైనా సరే తమ పిల్లలను మంచి చదువులు చదివించాలనే ఉద్దేశ్యంతో ప్రైవేటు పాఠశాలల్లో చేర్పిస్తున్నారు. ఇదే అదునుగా ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు అడ్డగోలుగా ఫీజులు పెంచుతూ విద్యార్థుల తల్లిదండ్రులపై తీవ్ర భారం మోపుతున్నారు. వారి జేబులను ఖాళీ చేస్తున్నాయి. టెక్నో, గ్రామర్, మోడల్, కాన్సెప్ట్ వంటి తోక పేర్లు తగిలించుకుని ప్రచారంలో దూసుకుపోతున్నాయి. ఏటా 20 -30 శాతం ఫీజులు పెంచుతున్నా ప్రభుత్వం కానీ, అధికారులు కానీ పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

### కరువైన నియంత్రణ

జిల్లాలో గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలలు రెండు వేలకు పైగా ఉన్నాయి. వీటిలో విద్యావ్యాపారం అడ్డూ అదుపు లేకుండా పోతుంది. స్టేట్, సీబీఎస్ఈ, తదితర బోర్డుల పేరిట ఫీజుల దోపిడికి పాల్పడుతున్నారు. ఇంత జరుగుతున్నా అధికారుల నియంత్రణ మచ్చుకైనా కనిపించడం లేదు. నాణ్యమైన విద్యాభోధన, మౌళిక సదుపాయాలు కల్పిస్తామని నమ్మబలుకుతూ ఎక్కువగా ఫీజులను వసూలు చేస్తున్నారు.

### బ్యాగులు, షూస్ ... అన్నీ భారమే ....

మార్కెట్‌లో పిల్లలకు సంబంధించిన పుస్తకాలు బ్యాగులు, వాటర్ బాటిళ్ళు, షూస్, ఇలా అన్ని రకాల వస్తువుల ధరలు పెరగడం తల్లిదండ్రులకు భారంగా మారింది. తోటి పిల్లలు రకరకాల వస్తువులు తెచ్చుకుంటే తమ పిల్లలలకు ఏది తక్కువ కాకూడదన్న భావనతో ఉన్న తల్లిదండ్రులు పిల్లలకు కావాల్సిన అన్ని వస్తువులు ఖరీదు ఎంతైనా సరే కొనుగోలు చేసి ఇస్తున్నారు. మార్కెట్‌లో అన్ని వస్తువుల ధరలు పెరగడంతో తల్లిదండ్రులు భారంగా భావిస్తున్నారు. జూన్ అంటేనే భయపడుతున్నారు. పాఠశాలల యాజమాన్యాలు పుస్తకాలు, నోట్ పుస్తకాలతో పాటు బ్యాగులను కూడా తమ వద్దనే కొనాలనే నిబంధనలు విధిస్తున్నాయి. దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు తప్పని పరిస్థితుల్లో అక్కడే కొనాల్సి వస్తుంది. పాఠశాల, కళాశాలను బట్టి ఖర్చు వస్తుంది. వసతి గృహాలలో ఉండే విద్యార్థుల కోసం హాస్టల్ ఫీజు చెల్లించాల్సి వస్తుంది. ఆయా విద్యాసంస్థలు విడతల వారీగా ఫీజు తీసుకుంటున్న జూన్‌లో అధికంగా వసూలు చేస్తుంటారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు సైతం నోట్ బుక్స్, స్టేషనరీ, హాస్టల్‌ల ఉండే వారికి ట్రంక్ పెట్టెలు, డ్రెస్సులు ఇతర ఖర్చులుంటాయి.

### ఫీజులు పెంచేసిన కార్పొరేట్ స్కూళ్ళు ...

ఫీజులు పెంచేసిన కార్పొరేట్ స్కూళ్ళ జిల్లాలోని శ్రీచైతన్య, నారాయణ వంటి స్కూళ్ళు, నల్గొండ పట్టణంలో ప్రముఖలైన విద్యాసంస్థలు యాజమాన్యాలు తమ విద్యా సంస్థల్లో 30 - 40 శాతం మేర ఫీజులను పెంచి వసూళ్ళకు పాల్పడుతున్నారు. త్వరలో విద్యాసంవత్సరం ప్రారంభం కానుండడంతో విద్యార్థులకు, తల్లిదండ్రులకు ముందస్తు ఫీజులు చెల్లించాలని, రాయితీలు ఇస్తామని ప్రకటించడంతో పాటు పుస్తకాలు, యూనిఫామ్స్, స్టేషనరీ కొనుగోలు చేయాలని తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాయి.

### కరువైన నియంత్రణ

జిల్లాలో గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలలు రెండు వేలకు పైగా ఉన్నాయి. వీటిలో విద్యావ్యాపారం అడ్డూ అదుపు లేకుండా పోతోంది. స్టేట్, సీబీఎస్ఈ, ఈ తదితర బోర్డులు పేరిట ఫీజుల దోపిడి యదేశ్చగా జరుగుతున్నా పర్యవేక్షణ గాని, నియంత్రణ గానీ మచ్చుకైనా కనిపించడం లేదు. నాణ్య విద్యాభోధన, మౌళిక సదుపాయాలు కల్పిస్తామని నమ్మబలుకుతూ ఎక్కువగా ఫీజులను వసూలు చేస్తున్నారు.

### మార్చాలన్న ఖర్చే

అద్దె ఇల్లు, రూములను, విద్యార్థులు విద్యాసంస్థలు మారాలన్నా దూర ప్రాంతాలలో చదవించినప్పుడు తల్లిదండ్రులు అక్కడికి వెళ్ళాలన్నా ఖర్చు తప్పదు. పంటలకు పెట్టిబడి జూన్ వ్యవసాయ కుటుంబాలకు ఆర్థిక భారంగా ఉంటుంది. తొలకరి వర్షాలు కురవగానే పెట్టుబడి మొదలవుతుంది. దున్నకాలు, విత్తనాలు, ఎరువులు, కూలీలకు, కౌలు రైతులకు కౌలు చెల్లించడం వంటి ఖర్చు ఉంటాయి. దసరా, దీపావళి వరకు పంట చేతికి వస్తుంది. అప్పటి వరకు రైతులు పెట్టుబడి పెట్టాల్సిందే. రైతుల కుటుంబంలో చదువుకునే పిల్లలుంటే ఒకేసారి ఖర్చులు తగులుతాయి.

### రూ.80వేల వరకు ఖర్చు వస్తుంది
### జోగు వెంకన్న .. కస్తాల

మా ఇద్దరు పిల్లలు ప్రభుత్వ కళాశాలలో చదువుతున్నారు. వారికి జూన్ నెలలో వివిధ ఖర్చుల నిమిత్తం రూ.30వేల వరకు ఖర్చు వస్తుంది. అదేవిధంగా నాలుగు ఎకరాల విస్తీర్ణంలో వ్యవసాయం చేస్తాను. ట్రాక్టర్ దున్నకాలకు, విత్తనాలకు, కూలీల కోసం రూ.30వేల నుంచి రూ.45వేల వరకు ఖర్చు వస్తుంది.

### పేద కుటుంబాలకు ఇబ్బందే ..
### తండు నరేష్‌గౌడ్, కంచనపల్లి



ఇద్దరు పిల్లల్లో ఒకరు ప్రైవేటు స్కూల్లో చదువుతున్నాడు. మరొకరిని హాస్టల్లో ఉంచి కాలేజీ చేయిస్తున్న, గత ఏడాది జూన్‌లో రూ.లక్షకు పైగా ఖర్చు వచ్చింది. ఈ సారి ఎంత వస్తుందో చూడాలి. జూన్ నెల అంటేనే మిగతా నెలలతో పోలిస్తే ఖర్చు ఎక్కువగా ఉంటుంది. పేద కుటుంబాలకు ఇబ్బందే ఉంటుంది.

### నిబంధనలు పాటించాలి
### బొల్లారం భిక్షపతి, జిల్లా విద్యాధికారి



విద్యా సంస్థలు ప్రభుత్వ నిబంధనలు పాటించాలి. ఇప్పటికే అన్ని విద్యాసంస్థల యాజ మాన్యాలకు స్పష్టమైన ఆదేశాలిచ్చాం. ఎక్కడైనా ఫీజుల కోసం బలవంతం చేస్తే ఫిర్యాదు చేయాలి. ప్రభుత్వం నిర్దేశించిన ధరల ప్రకారమే ఫీజు తీసుకోవాలి. లేదంటే చర్యలు తప్పవు.

# పకడ్బందీగా గ్రూప్ I పరీక్ష



మొదటి పేజీ తరువాయి

కలెక్టర్ ఎస్.వెంకట్రావు సూర్యాపేటలో ప్రతిభ జూనియర్ కళాశాల, శ్రీనిధి జూనియర్ కళాశాలను తనిఖీ చేశారు. పరీక్ష నిర్వహణ తీరు తెన్నులను పరిశీలించారు. దివ్యాంగులకు కింది ఫ్లోర్లో సదుపాయం కల్పించారు. పరీక్షా కేంద్రాలకు అభ్యర్థులు చేరుకునేందుకు హుజూర్నగర్, కోదాడ, తిరుమలగిరి, తుంగతుర్తి, ఖమ్మం, నల్గొండ, మిర్యాలగూడెం నుండి బస్సు సౌకర్యం సూర్యాపేటకు కల్పించారు. కలెక్టరేట్ స్ట్రాంగ్ రూమ్‌లో రూట్ల వారీగా ప్రశ్నా పత్రాల పంపిణీ ప్రక్రియను అదనపు కలెక్టటర్ ప్రియాంక, అదనపు ఎస్పి నాగేశ్వరరావుతో కలిసి కలెక్టర్ వెంకట్రావు పరిశీలించారు. అదనపు కలెక్టర్ సిహెచ్. ప్రియాంక ఏబీఎన్ ఉన్నత పాఠశాల, స్పందన డిగ్రీ, పిజీ కళాశాల కేంద్రాలను సందర్శించారు. బయోమెట్రిక్, హాజరు శాతము, మెడికల్ స్టాల్స్, పరీక్ష నిర్వహణను అడిగి తెలుసుకున్నారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించారు. సమయం దాటిన తర్వాత అభ్యర్థులను పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించలేదు. అభ్యర్థులను చెక్ చేసి కేంద్రాల్లోకి పంపారు. అదేవిధంగా నల్లగొండలో గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. 47 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. 16,899 మంది అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోగా 13,616 మంది అభ్యర్థులు హాజరయ్యారు. 3,283 మంది అభ్యర్థులు గైర్హాజరయ్యారు. 80.57 శాతం హాజరు నమోదయింది. కలెక్టర్ దాసరి హరిచందన నల్లగొండలో రామగిరిలోని ఉమెన్స్ డిగ్రీ కళాశాల పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేశారు. హాజరు శాతాని, కేంద్రంలో కల్పించిన సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని సూచించారు. మహాత్మా గాంధీ యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసి వివరాలను తెలుసుకున్నారు. అదేవిధంగా సందీప్ పాఠశాలలో పరీక్షా కేంద్రాన్ని, సెయింట్ ఆల్ఫాన్సెస్ పరీక్షా కేంద్రాన్ని అదనపు కలెక్టర్ పూర్ణచంద్ర తనిఖీ చేశారు. 10:30 గంటలకు ప్రారంభమైన పరీక్ష మధ్యాహ్నం ఒంటిగంటకు ముగిసింది. నల్లగొండ కలెక్టర్‌తో పాటు ఎస్పీ చందనా దీప్తి బందోబస్తును పరిశీలించారు. ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా జాగ్రత్తలు తీసుకున్నారు.










# రామోజీరావు జీవితం భవిష్యత్ తరాలకు అదర్శం

ః ఎమ్మెల్యే ,ఎమ్మెల్సీ

**హాలియా, ప్రభాతవార్త, జూన్ 9:**

చెరుకూరి రామోజీరావు జీవితం భవిష్యత్ తరాలకు అదర్శమని నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి, ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డిలు అన్నారు. అదివారం హాలియా మున్సిపాలిటీలోని బస్టాండ్ వద్ద ఉన్న తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద రామోజీరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రామోజీరావు మరణం తెలుగు రాష్ట్రాల ప్రజలకు తీరని లోటని, జీవిత కాలంలో వారందించిన సేవలు చిరస్మరణీయమన్నారు. తెలుగు ప్రజల హృదయాల్లో ప్రత్యేక స్థానం సంపాదించారని, సామన్య కుటుంబం నుంచి అంచలంచలుగా అత్యున్నత స్థానానికి ఎదిగిన మహనీయుడని, తెలుగు జాతి ఖ్యాతిని భారతదేశంతో పాటు ప్రపంచ వ్యాప్తంగా విస్తరింప చేసి చరిత్రను సొంతం చేసుకున్నారన్నారు. అయన మృతి పత్రిక రంగానికే కాదు తెలుగు రాష్ట్ర ప్రజలకు తీరని లోటని, రామోజీరావు జీవితం నేటి తరానికి , భవిష్యత్ తరాలకు అదర్శ, మార్గదర్శమని, వారి పవిత్ర అత్మకు శాంతి కలగాలని అయనకుటుంబ సభ్యులకు ప్రగాడ సానుభూతిని తెలియజేశారు. మరి కొద్ది రోజుల్లో ఈనాడు పత్రిక 50 వసంతాలు పూర్తి చేసుకుంటున్న తరుణంలో రామోజీరావు మృతి బాధాకరమన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్‌మండల పార్టీ అధ్యక్షులు



కుందూరు వెంకటరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపల్లి చంద్రశేఖం రెడ్డి, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గౌని రాజారమేష్‌యాదవ్, బారాసనాయకులు, జిల్లా కౌన్సిలర్ల ఫోరం అధ్యక్షులు వర్ర వెంకటరెడ్డి, వడ్డే సతీష్‌రెడ్డి, సురభి రాంబాబు, అకారపు నరేష్, మందా తిరుపతయ్య, మందా సైదులు రావుగౌతమ్, రాంబాబు, పాత్రికేయులు వద్దిరెడ్డి వెంకటరెడ్డి, సముద్రా దామోదర్, వెంకటరెడ్డి, వద్దిరెడ్డి చంద్రశేఖరరెడ్డి, శ్రీనివాస్, అరుణ్‌కుమార్, విద్యాసాగర్, రాఘవాచార్యులు, నాగిరెడ్డి, నాగరాజు, జగదీష్‌రెడ్డి, యడవల్లి రాంబాబు, బీవీ రమణరాజు, కేశబోయిన జానయ్య, నల్లమోతు వెంకటేశ్వర్లు, బండి రమేష్, మద్దిమడుగు మార్క్, చేగొండి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# మోడీ 3.0 ప్రమాణ స్వీకారోత్సవం సందర్భంగా బిజెపి వేడుకలు



**చౌటుప్పల్, జూన్ 9 ప్రభాతవార్త**

భారత ప్రధానిగా నరేం ద్ర మోడీ వరుసగా మూడో సారి పదవీ ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా ఆదివారం బిజెపి మున్సిపల్ శాఖ ఆద్వర్యంలో బాణా సంచాలు కాల్చి హర్షం వ్యక్తం చేశారు. మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నియోజకవర్గ ఇంచార్జీ దూడల భిక్షం, జిల్లా ఉపాధ్యక్షులు రామనగోని శంకర్, సీనియర్ నాయకులు గుజ్జుల సురేందర్‌రెడ్డి, ముత్యాల భూపాల్‌రెడ్డి, బత్తుల జంగయ్య, మండల అధ్యక్షులు మల్లేశం, మున్సిపల్ అధ్యక్షులు కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, కౌన్సిలర్లు పోలోజు శ్రీధర్‌బాబు, ఆలె నాగరాజు, ఆలె చిరంజీవి, వనం ధనుంజయ్య, బడుగు వెంకటేశం, పాలకుర్ల జంగయ్యగౌడ్, కడారి ఐలయ్య, కైరంకొండ అశోక్, గోశిక పురుషోత్తం, కాసుల వెంకటేశం, బోగ రామచంద్రం, పక్కీరు శ్రీనివాస్‌రెడ్డి, మిర్యాల రవి, కడవేరు పాండు, బడుగు కృష్ణ, అమృతం దశరథ, గుర్రం రవీందర్, తూర్పునూరి లక్ష్మణ్, గోశిక బావణారుషి తదితరులున్నారు.

# నూతన బ్రిడ్జీ పనులను త్వరిత గతిన పూర్తి చేయిస్తా : ఎమ్మెల్యే కుంభం

**బీబీనగర్, జూన్ 9 ప్రభాతవార్త**

గత ప్రభుత్వంలో నిర్లక్ష్యానికి గురైన రుద్రవెల్లి బ్రిడ్జీ పనులను త్వరిత గతిన పూర్తి చేస్తామని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడి అన్నారు. ర ుద్రవెల్లి గ్రామంలోని బ్రిడ్జీ పనులు, పాత బ్రిడ్జీను ఆదివారం ఆయన అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో బ్రిడ్జీ నిర్మాణం చేపట్టడంలో పూర్తి నిర్లక్ష్యం వహించారని, త్వరలోనే నిర్మాణ పనులను ప్రారంభించి పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం వెంకిర్యాల గ్రామంలో దుర్గామాత ఉత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ



కార్యక్రమాల్లో నాయకులు గోళి పింగల్‌రెడ్డి, పంజాల రామాంజనేయులుగౌడ్, పోట్ోళ్ల శ్యామ్‌గౌడ్, సింగిల్‌విండో చైర్మన్ మెట్టు శ్రీనివాస్‌రెడ్డి, వైస్ చైర్మన్ గడ్డం బాలక్రిష్ణగౌడ్, గోళి నరేందర్‌రెడ్డి, సుర్కంటి

# పట్టభద్రుల ఎమ్మెల్సీ మల్లన్నకు ఘన సన్మానము

**బీబీనగర్, జూన్ 9 ప్రభాతవార్త**



నల్లగొండ,వరంగల్, ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీగా ఎన్నికైన తీన్మార్ మల్లన్నను ఆదివారం బీబీనగర్ కాంగ్రెస్ నాయకులు కలిసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పోట్ోళ్ల శ్యామ్‌గౌడ్, సింగిల్‌విండో వైస్ చైర్మన్ గడ్డం బాలక్రిష్ణగౌడ్, ఎంపిటిసిలు గోళి నరేందర్‌రెడ్డి, నాయకులు కాసుల మహేష్‌గౌడ్, పంజాల ప్రవీణ్‌గౌడ్, ఉప్పలంచి రమేష్, లాలయ్య, ప్రసాద్ తదితరులున్నారు.

# కన్నుల పండుగగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**చౌటుప్పల్, జూన్ 9 ప్రభాతవార్త**

చౌటుప్పల్ మున్సిపాలిటీలోని తంగడపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన 1994-95 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమే ్మళనం పాఠశాల ఆవరణలో ఆదివారం కన్నుల పండుగగా నిర్వహించారు. గత చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ రోజంగా ఆనందోత్స వాల మధ్య జరుపుకున్నారు. పూర్వ ఉపాధ్యాయులను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులు బిఎన్.రెడ్డి, అంజయ్య, బీమిడి మోహన్‌ఎడ్డి, ఎండి.అబ్దుల్, కానుగుల వెంకటయ్య, పూర్వ విద్యార్థులు గోపాల్, పోలోజు అనిల్, ముత్యాలు, బాలరాజు, శేఖర్, జంగంగౌడ్, బ్రహ్మయ్య, క్రిష్ణ, పక్కీరు, గణేష్, విజయలక్ష్మీ, రజని, పద్మ, వసంత, మంజుల, జయమ్మ తదితరులున్నారు.



## నేరాలు-దారుణాలు

# విద్యుత్ ఘాతానికి గురై రైతు మృతి

**నార్కట్‌పల్లి, జూన్ 9 ప్రభాతవార్త**



వ్యవసాయ బావి వద్ద విద్యుత్ ఘాతానికి గురై రైతు మృతి చెందిన సంఘటన ఆదివారం మండలంలోని బెండల్ పాదు గ్రామంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఆదివారం మధ్యాహ్నం బెండల్ పహాడు గ్రామానికి చెందిన యానాల కృష్ణారెడ్డి తండ్రి మట్టారెడ్డి (58) తాను కౌలుకు తీసుకున్న వ్యవసాయ భూమిలో మోటారును రిపేర్ చేసి కరెంటు కనెక్షన్ ఇవ్వడానికి అక్కడే ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ ను బందు చేయడానికి ప్రయత్నించగా ప్రమాదవశాత్తు విద్యుత్ ఘాతానికి గురై మృతి చెందారు.కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్సై అంతిరెడ్డి తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి

**నార్కట్‌పల్లి, జూన్ 9 ప్రభాతవార్త**



గుర్తు తెలియని ఇద్దరు వ్యక్తులు రోడ్డు దాటుతుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన ఆదివారం నార్కట్‌పల్లి మండల కేంద్రంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నార్కట్‌పల్లి గ్రామ శివారులోని పంజాబీ ధాబా ఎదురుగా జాతీయ రహదారి 65 రోడ్డును దాటుతుండగా అదే సమయంలో హైద్రాబాదు వైపు వెళుతున్న గుర్తు తెలియని వాహనము ఢీకొట్టగా ఇద్దరు వ్యక్తులను ఢీకొటింది.వీరిలో గుర్తు తెలియన ఒక మగ వ్యక్తి మరియు ఒక ట్రాన్స్‌జెండర్ ఉండగా మగ వ్యక్తి అక్కడిక్కడే మృతి చెందారు.మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి.స్థానికులు 100 కు ఫోన్ చేయగా వారు వెంటనే అక్కడికి చేరుకుని క్షతగాత్రులను ఆస్పత్రికి చేర ్చడంతో పాటు మృతుడిని నల్లగొండ మార్చురికి తరలించారు.డయల్ 100 పిసి శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్సై అంతిరెడ్డి తెలిపారు.

# రైతు భరోసా ఇచ్చి రైతులను ఆదుకోవాలి

**బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా మండల వైస్ ప్రసిడెంట్ పల్లె అనిల్**



**దేవరకొండ, జూన్ 09, ప్రభాతవార్త:** జూన్ నెలలో రైతులు పెట్టుబడి సాయం లేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న సందర్భంగా రైతులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా ఎకరానికి రూ. 15వేలు ఇచ్చి తెలంగాణ రైతాంగాన్ని ఆదుకోవాలని పల్లె అనిల్ డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు రైతుబంధు డబ్బులు రైతులకు మే, జూన్ నెలలోనే అకౌంట్‌లో పడేవి అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కొత్తగా రైతు భరోసా పథకానికి నియమ నిబంధనలు ఇప్పటి వరకు ప్రకటించకపోవడం చాలా దరదృష్టకరమన్నాడు. అలాగే ఆగస్టులోపు రైతు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు.

# ఉమారాణి మృతి పట్ల సంతాపం తెలిపిన యువనాయకులు

**నార్కట్‌పల్లి, జూన్ 9 ప్రభాతవార్త**



నార్కట్‌పల్లి పట్టణ కేంద్రానికి చెందిన పుట్టపాక ఉమారాణి ఇటవలి అనారోగ్యంతో మృతి చెందారు.ఆదివారం ఆమె దశదిన కర్మ సందర్భంగా ప్రజా సేవకుడు యువనాయకులు జెనిగె శివశంకర్ ఆమె చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. రూ.5 వేల ఆర్థిక సహాయాన్ని అందించి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపి వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు.

# కళ్యాణ మండపానికి విరాళం

నడిగూడెం,జూన్09, ప్రభాతవార్త :

మండల కేంద్రమైన నడిగూడెం శ్రీకోదండ రామస్వామి దేవాలయ మండప నిర్మాణానికి గాను పలువురు దాతలు ముందుకు వచ్చి ఆదివారం విరాళం ప్రకటించారు. నడిగూడెంకు చెందిన పందిరి వెంకటరామనర్సయ్య అంతమ్మ దంపతులు వారి కుటుంబసభ్యులు లింగారెడ్డి, శ్రీనివాసరెడ్డి, నర్సిరెడ్డిలు రూ.20,232లు విరాళంగా అందజేశారని ఆలయ కమిటీ సభ్యులు వెంకటరత్నం, వెంకటేశ్వర్లు భువనగిరి ఉపేందర్ తెలిపారు. అదేవిధంగా సింగిల్‌విండో మాజీ చైర్మన్ గుప్తా రమేష్, సైదమ్మ దంపతులు వంద సిమెంట్ కట్టలు విరాళంగా ప్రకటించారు. అదేవిధంగా నడిగూడెంకు చెందిన బీరవల్లి శ్రీనివాసరెడ్డి అరుణ దంపతులు రూ.10,116లు విరాళంగా అందజేశారని అన్నారు. కళ్యాణ మండపం నిర్మాణంలో ఉన్నందున దాతలు ముందుకు వచ్చి సహకరించాలని కమిటీ సభ్యులు కోరారు.

# వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షునిగా పుల్లారావు

చిలుకూరు, జూన్ 9 ప్రభాతవార్త :




వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ సూర్యాపేట జిల్లా అధ్యక్షునిగా యడవల్లి పుల్లారావు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఆదివారం విలేకర్లకు తెలిపారు. హైదరాబాద్‌లోని వనస్థలిపురం కర్నాటి గార్డెన్ ఫంక్షన్‌హాల్‌లో జరిగిన తెలంగాణ లిఫ్టింగ్ అసోసియేషన్ ఎన్నికల్లో నియమించడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా ప్రధాన కార్యదర్శిగా పోలదుసు ఖ్యాతి, ఉపాధ్యక్షునిగా భస్కర విజయ్, కోశాధికారిగా సోమగాని ఈశ్వరయ్య, జాయింట్ సెక్రటరీగా సంక్రాంతి విజయ శేఖర్‌ను నియమించడం జరిగింది. అలాగే తెలంగాణ వెయిట్ లిఫ్టింగ్ ఎన్నికల్లో అథ్లెటిక్ చాంపియన్ ముకిరా కీర్తికి పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. మన ప్రాంతంలో ఉన్నటువంటి క్రీడాకారులకు జాతీయ స్థాయిలో మెరుగైన అవకాశాలు కల్పించి ఉన్నతమైన స్థానాలకు వుళ్లేలా ప్రోత్సాహం అందిస్తారని తెలిపారు.

# ఘనంగా ఉపాధ్యాయ సంఘం ఆవిర్భావ దినోత్సవం

చిలుకూరు, జూన్ 9 ప్రభాతవార్త :



మండలకేంద్రంలో రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఎస్టీయూ 77వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా స్థానిక బస్టాండ్ సెంటర్‌లో ఉన్న ఎస్టీయూ జెండాను స్వాతంత్ర్య సమరయోధులు దొడ్డా నారాయణరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు ఎస్టీయూ ఉపాధ్యాయ సంఘ నాయకులు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్న సంఘం ఎస్టీయూ అని ఉపాధ్యాయ బదిలీలను పారదర్శకంగా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పుట్టపాక అంజయ్య, సురగాని లింగయ్య, కొండా వెంకయ్య, కన్నం సాహెబ్, రామాంజనేయులు ఎస్‌కె సోందు తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ సిటిజన్ నూతన కమిటీ ఎన్నిక

మునగాల ప్రభాతవార్త:

మండల పరిధిలోని వెంకటరాంపురంలో సీనియర్ సిటిజన్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులుగా చెవుల సైదయ్య, ఉపాధ్యక్షులుగా జిల్లపల్లి వెంకయ్య, ప్రధాన కార్యదర్శిగా వెంకట రాములు, సహాయ కార్యదర్శిగా బిక్షం, కార్యనిర్వాహక కార్యదర్శిగా వెంకయ్య, కోశాధికారిగా దొంగర వెంకటేశ్వర్లు, కార్యవర్గ సభ్యులుగా నరసయ్య, వెంకయ్య, రామ నరసయ్య, నాగయ్య, లక్ష్మయ్యలను ఎన్నుకున్నారు.

# పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

-త్వరలో రేషన్ కార్డుల జారీ

-ఇక సన్న బియ్యం పంపిణీకి చర్యలు

-85 పనులకు రూ.124.65 కోట్లు మంజూరు

-పవర్ ట్రాన్స్‌ఫర్మర్ల ఏర్పాటుకు రూ.15 కోట్లు మంజూరు

-సమీక్ష సమావేశంలో మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి వెల్లడి

ప్రభాతవార్త సూర్యాపేట:



కోదాడ, హుజూర్నగర్ నియోజకవర్గాలలో చేపట్టే పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, పనుల విషయంలో రాజీ పడవద్దని రాష్ట్ర భారీ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తం కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం హుజూర్నగర్ మంత్రి క్యాంపు కార్యాలయంలో రోడ్లు, భవనాలు, పంచాయతీరాజ్, విద్యుత్ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కోదాడ, హుజూర్నగర్ నియోజకవర్గాలలో చేపట్టే పనులు, కొత్త పనుల ప్రతిపాదనపై శాఖల వారీగా ఆయన సమీక్ష చేశారు. పంచాయతీ రాజ్ శాఖ ద్వారా 85 పనులకు రెండు నియోజకవర్గాల్లో కొత్త, రెన్యువల్ పనులకు 124.65 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. విద్యుత్ శాఖ నుండి రెండు నియోజకవర్గాల్లో రెండు పవర్ ట్రాన్స్ఫార్మర్ల ఏర్పాటుకు 15 కోట్లు, రెండు విద్యుత్ సబ్స్టేషన్ల నిర్మాణానికి ఐదు కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. కోదాడ, హుజూర్నగర్‌లో వసతి గృహాలకు నిధులు మంజూరు చేయిస్తానన్నారు. రామస్వామి గుట్ట వద్ద నిర్మించిన హౌసింగ్ పనుల పురోగతిని పరిశీలన చేసి అధికారులకు దిశా నిర్దేశం చేస్తామని చౌకధర్ల దుకాణాల నుండి సన్నబియ్యము పంపిణీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.



# అన్ని దానాలలో రక్తదానం గొప్పదానం

-పది నెలల బాబుకు రక్తదానం

కోదాడ ప్రభాతవార్త:





మండల పరిధిలోని గణపవరం గ్రామానికి చెందిన పూసపాటి నరేష్ పది నెలల కుమారుడు విశ్వ ఉజ్వల్‌కు గుండె ఆపరేషన్ చేయించేందుకు హైదరాబాద్ అపోలో హాస్పిటల్‌లో చేర్పించారు. ఆదివారం సదరు బాలునికి ఏ నెగిటివ్ రక్తం అవసరపడడంతో విషయం తెలుసుకున్న పట్టణానికి చెందిన ఎంబిఎం ట్రస్ట్ సభ్యులు స్పందించి తమ ట్రస్టులో దోనార్ సభ్యుడైన కాపుగల్లు గ్రామానికి చంఎదిన జిల్లా నరేష్ నుండి ఏ నెగటివ్ బ్లడ్‌ను సేకరించి బాలుని ఆపరేషన్‌కై అందజేసినట్లు ట్రస్ట్ చైర్మన్ మాతంగి సురేష్ తెలిపారు. జిల్లా చేసినట్లు ఆయన తెలిపారు. ట్రస్ట్ కార్యక్రమాలకు సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి అభినందనలు తెలిపారు.




# ప్రభుత్వ పథకాలను ఉపయోగించుకోవాలి

నడిగూడెం,జూన్09, ప్రభాతవార్త :



కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలు ఉపయోగించుకోవాలని మండల బీజేపీ ప్రధాన కార్యదర్శి మేకల నాగరాజు అన్నారు. మండలంలోని చెన్నకేశవాపురం, నారాయణపురం గ్రామాలకు చెందిన పలువురికి ఆదివారం లేబర్ కార్డులను అందజేసిన అనంతరం ఆయన మాట్లాడారు. రేషన్‌కార్డు ఉండి 18 సంవత్సరాల నుంచి 55 సంవత్సరాలలోపు ఉన్నవారు ఈ లేబర్ కార్డులను పొందవచ్చునని అన్నారు. వీటి ద్వారా కుటుంబంలో ఇద్దరు ఆడ పిల్లలకు రూ.30వేలు చొప్పున వివాహ కానుకగా ఇస్తారని అన్నారు. అదే విధంగా మొదటి, రెండవ కాన్పులకు రూ.30వేలు ఇవ్వనున్నట్లు తెలిపారు. సహజ మరణం జరిగితే రూ.1.30లక్షలు ప్రమాద బీమా ద్వారా రూ.6.30 లక్షల వరకు వస్తాయన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలతో ప్రయోజనాన్ని కలిగిస్తున్నందున వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్య క్రమంలో సునీత, ఉపేంద్ర, వీరయ్య, ఎలమంచమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# రూ.5వేలు ఆర్థిక సహాయం

నడిగూడెం,జూన్09, ప్రభాతవార్త :

మండల కేంద్రమైన నడిగూడెంకు చెందిన గంటెపోంగు దానియేలు రోడ్డు ప్రమాదంలో గాయపడడంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు వల్లపు శ్రీనివాస్ ముందుకు వచ్చి రూ.5వేలు ఆర్థిక సహాయాన్ని ఆదివారం అందజేశారు. వైద్యఖర్చుల నిమిత్తం ఈ సహాయాన్ని ఆయన అందించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు దున్న రాజు, తిరుమలేష్, పెద్ద వెంకన్న, నాగరాజు, రాము, ఎల్లయ్య, మురళి, లక్ష్మయ్య, రాజశేఖర్, చరణ్, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు నిర్మాణం పూర్తిగావించాలని వినతి

నడిగూడెం,జూన్09, ప్రభాతవార్త :

మండలంలోని రత్నవరం గ్రామం నుంచి తెల్లబెల్లి మీదుగా ఆకుపాముల వరకు రోడ్డు అధ్వానంగా ఉన్నందున నిర్మాణం చేపట్టాలని నల్గొండ, పార్లమెంట్ కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల మానిటరింగ్ కమిటీ కన్వీనర్ బీజేపీ నాయకుడు వంగవీటి శ్రీనివాసరావు కోరారు. ఈ మేరకు ఆదివారం రాష్ట్ర రవాణా శాఖ మంత్రికి విన్నవించినట్లు ఆయన తెలిపారు. రోడ్డుపై గుంతలు పడి కంకర తేలి ప్రయాణించే పరిస్థితి లేకుండా పోయిందన్నారు. రాత్రి వేళల్లో తెలియని వారు రోడ్డుపై ప్రయాణిస్తూ ప్రమాదాలకు గురవుతున్నారని అన్నారు. నిత్యం సదరు రహదారి గుండా ఎన్నో గ్రామాలకు వాహనాలు ప్రయాణిస్తుంటాయని, రోడ్డు అధ్వానంగా ఉండడంతో ఇబ్బందులు తలెత్తుతుంటాయని అంటున్నారు. వెంటనే రోడ్డు నిర్మాణం చేపట్టాలని శ్రీనివాసరావు మంత్రికి అందజేసిన వినతిపత్రంలో పేర్కొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**కోదాడ ప్రభాతవార్త:** మండల పరిధిలోని నల్లబండగూడెం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన శనివారం రాత్రి చోటు చేసుకుంది. రూరల్ ఎస్సై అనిల్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం హైదరాబాదుకు చెందిన సమీర్‌ఫారిక్ 34 హైదరాబాదు నుండి ఒక శుభకార్య నిమిత్తం విజయవాడ వెళుతుండగా మండల పరిధిలోని నల్లబండగూడెం గ్రామం వద్ద కారు అదుపుతప్పి డివైడర్ను ఢీ కొన్నట్లు తెలిపారు. ఈ ప్రమాదంలో ఫారిక్ అక్కడికక్కడే మృతి చెందినట్లు ఆయన తెలిపారు. బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# వర్షపు నీరు నిల్వకుండా ప్రణాళికలు సిద్ధం చేయండి

**బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే**

**అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్షా సమావేశం**

**మానసూన్ ప్రిపరేషన్ యాక్షన్ ప్లాన్‌పై పవర్ పాయింట్ ప్రజంటేషన్**

పోచమ్మ మైదాన్, ప్రభాతవార్త



ఈ వర్షాకాలంలో నగరంలో వర్షపు నీరు నిల్వకుండా పక్కా ప్రణాళికలు సిద్ధం చేయాలని బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. ఆదివారం కమిషనర్ క్యాంపు కార్యాలయంలో బల్దియాకు చెందిన ఆయా సంబంధిత విభాగాల ఉన్నతాధికారులతో వివిధ పథకాల కింద అభివృద్ధి పనుల పురోగతి, వర్షాకాలంలో ముంపు నివారణకు కార్యాచరణ ప్రణాళిక తదితర అంశాలపై కమిషనర్ సుదీర్ఘంగా సమీక్షించి సమర్ధవంతంగా నిర్వహించేందుకు తగు సూచనలు చేశారు. బల్దియా వ్యాప్తంగా స్మార్ట్ సిటీ పథకంలో భాగంగా కొనసాగుతున్న వివిధ అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్షించిన కమిషనర్ ఇప్పటి వరకు ప్రారంభమై పూర్తి కాని పనులు, మధ్యలో ఆగిపోయిన పనులు, నూతనంగా టెండర్ పూర్తయి ఇంకా ప్రారంభం కాని పనులు అందుకు గల కారణాలను ఎస్ఈ ని అడిగి తెలుసుకున్నారు. త్వరగా వాటిని ప్రారంభించి పూర్తి చేయాలని సూచించారు. ముఖ్యంగా వర్షాకాలంలోముంపు నివారణకు పక్కా కార్యాచరణ ప్రణాళికలో భాగంగా పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా అధికారులు కమిషనర్‌కు తెలియజేస్తూ వర్షాకాలం నేపథ్యంలో భారీ వర్షాలు కురిసే క్రమంలో నీటి ప్రవాహ స్థితి గతులు ఎలా ఉంటాయని ఒక వేళ ముంపునకు గురయ్యే అవకాశం ఉన్న ప్రాంతాలు డ్రైన్ స్థితి గతులు, నగరంఓలని ప్రధానా నాళాలు, భద్రకాళి చెరువులోకి వర్షం నీరు ఎలా చేరుతుంది. భారీ వర్షం కురిసే క్రమంలో కాలనీలు ముంపునకు గురి కాకుండా చేపట్టాల్సిన చర్యలపై కూలకంషంగా చర్చించారు. గతంలో రూ. 158 కోట్లతో నిర్మించాలని ప్రతిపాదనలు ఇవ్వడం జరిగిందని, టెండర్ దశలో ఉందని కమిషనర్‌కు అధికారులు తెలిపారు. సర్‌ప్లస్ వాటర్‌ను ఏ విధంగా తొలగించాలో అందుకు తగిన ప్రణాళికలతో సిద్ధంగా ఉండాలని కమిషనర్ సూచించగా టియు ఎఫ్ఐడిసిలో దీర్ఘకాలిక ప్రణాళికలో భాగంగా రూ. 250 కోట్లతో ఇరిగేషన్ శాఖ ద్వారా ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాల్సి ఉందని అధికారులు కమిషనర్‌కు తెలిపారు. నగరంలోని బంధం చెరువు ప్రాంతంలో ఆర్అండ్‌బి శాఖ ద్వారా గతంలో సామర్థ్యం మేరకు కల్వర్టులు నిర్మించకపోవడం వలన హన్మకొండలోని కొన్ని ప్రాంతాలు భారీ వర్షాలు కురిసే క్రమంలో జలమయం అవుతున్నాయని వాటి స్థాయి పెంచడం వల్ల సమస్యకు పరిష్కారం లభిస్తుందని తెలిపారు. హన్మకొండ అంబేద్కర్ భవన్ ప్రాంతంలో డ్రైన్ సెక్షన్లు చిన్నగా ఉండడం వల్ల సమీప కాలనీ ప్రాంతాలు భారీ వర్షం కురిస్తే జలమయం అవుతున్నాయని ఆయా డ్రైన్లను విస్తరించాలని తెలిపారు. వర్షాకాలం నేపథ్యంలో ఇంజనీరింగ్, శానిటేషన్ అధికారులు, సిబ్బంది సమన్వయంలో పని చేస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అన్నారు. లోతట్టు ప్రాంతాల్లో నీరు నిల్వ ఉండకుండా చర్యలు చేపట్టాలని కచ్చాకాలువలు తీయడం ద్వారా నీరు నిల్వ ఉండకుండా చూడాలని అన్నారు. భారీగా నీరు నిలిచే ప్రాంతాల్లో సక్షన్ జెట్ యంత్రాల ద్వారా తొలగించాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈలు కృష్ణారావు, ప్రవీణ్ చందద్ర, సిఎంహెచ్ఓ డా.రాజేష్, సిటీ ప్లానర్ వెంకన్న, ఈఈలు రాజయ్య, శ్రీనివాస్, సంజయ్ కుమార్, డిఇ లు రవికుమార్, సారంగం రవి కిరణ్, ఎస్ఎఫ్ఓ దయానంద్‌పాల్గొన్నారు.

# నెక్కొండ హైస్కూల్ టీచర్‌కు ఇస్రో ఆహ్వానం

**-5రోజుల శిక్షణకు అవకాశం**

నెక్కొండ, జూన్ 9, ప్రభాతవార్త



నెక్కొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఉపాధ్యాయుడు పూస కిషోర్‌కి ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ రిమోట్ సెన్సింగ్,ఇస్రో ఆధ్వర్యంలో 5రోజుల శిక్షణకు అవకాశం దక్కింది.భారత అంతరిక్ష పరిశోధన సంస్థ(ఇస్రో),ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ రిమోట్ సెన్సింగ్(ఐఐఎస్ఆర్) సంయుక్తంగా పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులకు ఆన్లైన్లో ఇస్తున్న శిక్షణలో కిషోర్‌కు అవకాశం లభించింది.స్థానిక ఉన్నత పాఠశాలలో హిందీ పండితుడిగా పని చేస్తున్న కిషోర్ హిందీ బోధనతోపాటు సైన్స్ అండ్ టెక్నాలజీ, స్కూల్ ఇన్నోవేటివ్ ఛాలెంజెస్ తదితర కార్యక్రమాలలో కొన్నేళ్లుగా చురుకుగా పాల్గొంటూ శాస్త్ర,సాంకేతిక అంశాలపైన తన ఆసక్తిని కనబరుస్తుంటారు.ఈ క్రమంలో జూన్ 10 నుంచి 14వరకు 5రోజులపాటు నిర్వహించే శిక్షణ కార్యక్రమానికి కిషోర్‌కి చోటు దక్కింది.స్పేస్ టెక్నాలజీ దాని అనువర్తనాలు అనే అంశంపై ఈ శిక్షణ కార్యక్రమం కొన సాగనుంది. ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ రిమోట్ సెన్సింగ్ ఆన్లైన్ శిక్షణ కార్యక్రమానికి కిషోర్‌కి అవకాశం రావడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు రంగారావు, సహచర పాఠశాల ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కిషోర్‌ను స్టేట్ కన్స్యూమర్స్ కౌన్సిల్ వైస్ చైర్మన్ బూరుగుపల్లి శ్రవణ్ కుమార్ తదితరులు అభినందించారు.

# బిజెపి బీసీ మంత్రం

మొదటి పేజీ తరువాయి

అడుగులు వేస్తుంది. 2023 డిసెంబర్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో అనుకున్న స్థానాలు బిజెపికి రానప్పటికి ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీతో పోటిపడి 8 పార్లమెంట్ స్థానాలను గెలుచుకొని కమలం పార్టీ క్యాడర్‌లో జోష్ నింపింది. మొత్తం 17 ఎంపీ స్థానాలకు గాను అధికార కాంగ్రెస్ పార్టీ 8 గెలుచుకోగా బిజెపి 8, ఎంఐఎం 1 గెలుచుకున్న విషయం విధీతమే. కాగా జనాభలో 56 శాతం ఉన్న బీసీలకు పెద్దపీట వేయాలనే లక్ష్యంతో పావులు కదుపుతుంది. అందులో భాగంగానే కేంద్రమంత్రి వర్గంలో తెలంగాణ రాష్ట్రం నుండి బీసీ సామాజిక వర్గానికి చెందిన కరీంనగర్ ఎంపి బండి సంజయ్‌కి కేంద్రమంత్రి వర్గంలో అవకాశం కల్పించినట్లు తెలుస్తోంది. మరో అడుగులు ముందుకు వేసి తెలంగాణ రాష్ట్ర కమలం దలపతిగా ఇటీవలనే మల్కాజిగిరి నుండి ఎంపీగా గెలుపొందిన బీసీ సామాజిక వర్గానికి చెందిన ఈటెల రాజేందర్‌కు అధ్యక్ష పదవి కట్టబెట్టనున్నట్లు బిజెపి పార్టీ వర్గాల్లో చర్చ జోరందుకుంది. కాగా గత పది సంవత్సరాలు అధికారంలో ఉన్న గులాభి పార్టీకి ఇటీవల జరిగిన ఎంపి ఎన్నికల్లో ఒక్కసీటు కూడా రాకపోవడంతో పార్టీ అదిష్టానం అంతర్మథనంలో పడింది. పార్లమెంట్ ఎన్నికల ముందు కొందరు గులాభి ఎమ్మెల్యేలు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోగా మరికొందరు కమలం పార్టీలో చేరాలా అధికార కాంగ్రెస్ పార్టీలో చేరాలా సమాలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది. రోజు రోజుకు గులాబి పార్టీ వాడి పోతుండటంతో బిఆర్ఎస్ అధినేత సీఎం కేసిఆర్ నిరాశ నిస్రృహలో కొట్టు మిట్టాడుతున్నారు. మరికొందరు ద్వితీయ శ్రేణి బిఆర్ఎస్ నాయకులు తమ ఉనిఖి ప్రశ్నార్థకంగా మారడంతో అధికార కాంగ్రెస్ పార్టీలో చేరాలని సమాలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది. తెలంగాణ ఉద్యమానికి ఊపిరిపోసి 2001 నుండి గులాభి పార్టీ వెంట ఉన్న ఓరుగల్లు గులాభి నేతలు ఒక్కరొక్కరు పార్టీని వీడుతుండటంతో ఓరుగల్లులో కారు పార్టీ ఖాళీ అవుతుంది. ఓరుగల్లుకు చెందిన కొందరు బిఆర్ఎస్ ముఖ్య నేతలు తెలంగాణ కాంగ్రెస్ అదిష్టానంతో చర్చలు జరుపుతున్నట్లు తెలుస్తోంది. మరికొందరు కమలం పార్టీ వైపు మొగ్గు చూపుతున్నట్లు చర్చ జరుగుతుంది. ఓరుగల్లు ఉమ్మడి జిల్లానే కాకుండా తెలంగాణ రాష్ట్రంలో బహుజనులతో సత్సంబందాలు ఉన్న ఈటెల రాజేందర్ కమలం పార్టీకి అధ్యక్షుడు అయితే రాభోయే రోజుల్లో కమలం పార్టీ రెండో స్థానంలో ఉంటుందని 2028 ఎన్నికలే లక్ష్యంగా బిజెపి అదిష్టానం వ్యూహాత్మకంగానే ఈటెల రాజేందర్‌ను నియమిస్తుందన్న చర్చ ఓరుగల్లు ఉమ్మడి జిల్లాలో జోరందుకుంది. రాభోయే రోజుల్లో అధికార కాంగ్రెస్ పార్టీతో డీకొట్టేది ఎవరో తేలాల్సి ఉంది.





# వలిగొండ మూసీ బ్రిడ్జి రోడ్డు మరమత్తు పనులు వెంటనే చేపడుతాం

-ఎమ్మెల్యే కుంభం



**వలిగొండ ప్రభాతవార్త:** వలిగొండ పట్టణంలోని మూసి బ్రిడ్జి రోడ్డు మరమత్తు పనులు వెంటనే చేపట్టి వాహనదారుల బాధలు తీర్చుతాను అని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన సంబంధిత అధికారులతో మూసి బ్రిడ్జినీ క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి మాట్లాడుతూ.. ఇక్కడ బ్రిటీష్ కాలంలో నిర్మించిన బ్రిడ్జి శిదిలం అవడంతో గత 15, 18 సంవత్సరాల క్రితం నూతన బ్రిడ్జి నిర్మించారు. గత 10 సంవత్సరాల నుండి బ్రిడ్జి మరమత్తులు చెపట్టక ధ్వంసం అవడానికి కారణాలు గుర్తించక అద్వాన్నంగా మారింది. ఈ దారి గుండా హైదరాబాద్, విజయవాడకు వెల్లాలంటే ఈ దారి గుండానే వెళ్లాలి. దూరం తగ్గుతుండ డంతో వాహనదారులు ఈ దారినే ఎంచుకుంటారు. ఈ దారి గుండా అనేక బారి వాహనాలు వెలుతుండగా ఆలనపాలన చూడకపోవడంతో ఆధ్వాన్నంగా మారింది. బ్రిడ్జిపై రోడ్డును వేయడానికి నైపుణ్యం కలిగిన వారిని సలహాలతో వెంటనే మరమత్తులు చేపడతానని అన్నారు. ఈ బ్రిడ్జి స్థానంలో 4 చైన్‌ల బ్రిడ్జి నిర్మాణనానికి రోడ్డు భవనాల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డితో మాట్లాడి మంజూరి చేయిస్తానని అన్నారు.

# వివాహ కార్యక్రమానికి హాజరైన మంత్రి ఉత్తమ్



**మఠంపల్లి జూన్ 9 ప్రభాతవార్త** మండలంలోని పెదవీడు గ్రామశాఖ అధ్యక్షుడు షేక్ కరీం కుమార్తె వివాహ మహోత్సవ కార్యక్రమానికి భారీ నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి హాజరయా ్యరు. మఠంపల్లి మండల కేంద్రంలోని లక్ష్మీనర్సింహ ఫంక్షన్ హాల్‌లో జరిగిన వివాహ వేడుకలో పాల్గొని దంపతులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా మండలవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో మంత్రిని ఆహ్వానించేందుకు మఠంపల్లికి చేరుకొని ఘనంగా స్వాగతం పలికారు. వివాహ వేడుకలో పాల్గొన ్న అనంతరం పార్టీ నాయకులతో మండల విషయాలపై మంత్రి కొంతసేపు చర్చించారు. ఈ కార్య క్రమంలో పార్టీ సీనియర్ నాయకులు సాముల శివారెడ్డి, కాం గ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు భూక్య మంజునాయక్, హుజూర్‌నగర్ ఎంపిపి గూడెపు శ్రీను, సింగారపు సైదులు, వంటిపులి శ్రీనివాస్, చిలక గురవయ్య, ఎం.ఎం.యాదవ్, సక్రునాయక్ తదితరులు పాల్గొనా ్నరు.

# ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

వలిగొండ ప్రభాతవార్త:



స్థానికవెంకటేశ్వర జిల్లా పరిషత్ ఉన్నత పాటశాలలో అమర్ న్యూరో సెంటర్ భువనగిరి ఆధ్వరనంయలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే కుంభం అనిలన కుమార్ రెడ్డి ప్రారంభించి మాట్లాడుతూ.. పరిసర ప్రాంత ప్రజలు ఈ ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేసిన అమర్ న్యూరో సెంటర్ డాక్టర్లను అభినందించారు. ఇలాంట సేవా కార్యక్రమాలు భవిష్యత్‌లో చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూతి రమేషన రాజ్, జెడ్పిటీసీ వాకిటి పద్మ అనంత రెడ్డి, వైస్ ఎంపీపీ బాతరాజు, ఉమ బాలనర్సింహ, ఎంపీటీసీలు కుందారపు యశోద కొమరయ్య, పల్లెర్ల భాగ్యమ్మ రాజు తదితరులు పాల్గొన్నారు.

# రాళ్లతో దాడి... బంగారు ఆభరణాల చోరీ

- కారులో నిద్రిస్తున్న వారిపై గుర్తు తెలియని దుండగులు దాడి
- 5 తులాల బంగారు ఆభరణాలు చోరీ
- ఘటనా స్థలాన్ని పరిశీలించిన ఎస్పీ చందనాదీప్తి

చిట్యాల రూరల్, జూన్ 09, ప్రభాతవార్త:

జాతీయ రహదారిపై ప్రయాణిస్తూ రాత్రి సమయంలో విశ్రాంతి కోసం కారును పార్కింగ్ చేసి నిద్రిస్తుండగా గుర్తు తెలియని దుండగులు వచ్చి రాళ్ళతో కారు అద్దాలను ధ్వంసం చేసి ప్రయాణికులపై దాడి చేసి బంగారు ఆభరణాలు చోరి చేసిన దారి దోపిడి జరిగిన సంఘటన చిట్యాల మండలంలోని పెద్దకాపర్తి గ్రామ శివారులో శనివారం రాత్రి చోటు చేసుకుంది. చిట్యాల ఎస్ఐ డి. సైదాబాబు తెలిపిన వివరాల ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తూర్పు గోదావరి జిల్లా అమలాపురం మండల తోట్లపాలెం గ్రామానికి చెందిన పల్లెపు శృతి తన సోదరుడు పంచాక్షరీ, వదిన అఖిల, వారి కుమారుడు దేవాన్ష్‌తో కలిసి టిఎస్ 08జెజె 8887 నెంబర్ గల బోలెరో కారులో ఈనెల 8వ తేదిన హైదరాబాద్‌కు బయలుదేరారు. కాగా మార్గమధ్యలో చిట్యాల మండలంలోని పెద్దకాపర్తి గ్రామశివారులోకి రాగానే అర్ధరాత్రి రెండున్నర గంటలు కావటంతో వాహనాన్ని నడుపుతున్న పంచాక్షరీ అలిసిపోవడంతో జాతీయ రహదారి ప్రక్కన గల సర్వీస్ రోడ్డులో వాహనాలు నిలిపే స్థలంలో ఆకారును ఆపాడు. అదే కారులో ఉన్న వారికి నిద్రోస్తుందని చెప్పికారు డోర్లకు లాక్ చేసుకొని అందులోనే నిద్రిస్తున్నారు. కొద్దిసేపటి తర్వాత టీషర్ట్‌లు ధరించిన ఇద్దరు దుండగులు తమ ముఖాలు కన్పించకుండా బట్టలు కట్టుకొని బోలెరో కారు అద్దాలపై రాళ్ళతో దాడి చేసి పగులగొట్టారు. దీంతో వెంటనే మేల్కొన్న కారులో ఉన్న పంచాక్షరీ అఖిలను బయటకు లాగి వారిపై రాళ్ళతో దాడి చేసి గాయపరిచి అఖిల ఒంటిపై ఉన్న 3తులాల బంగారు పుస్తెల తాడు, పంచాక్షరీ చేతి వేలుకున్న 10 గ్రాముల బంగారు ఉంగరం, పల్లెపు శృతి మెడలోని 10 గ్రాముల బంగారు గొలుసును దుండగులు దొంగలించి పారిపోయారు. గాయపడిన వారిని నార్కట్‌పల్లిలోని కామినేని ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనపై శృతి ఆదివారం చిట్యాల పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. ఘటనా స్థలాన్ని ఎస్పి చందన దీప్తి ఆదివారం పరిశీలించారు. చోరీ జరిగిన ఘటన గురించి ఆమె చిట్యాల ఎస్ఐ సైదాబాబును అడిగి తెలుసుకున్నారు. ఘటనా స్థలాన్ని క్లూస్ టీమ్, డాగ్ స్క్వాడ్ పరిశీలించింది. ఆమె వెంట నల్లగొండ డీఎస్పి కొలను శివరాంరెడ్డి, ఎస్ఐ సైదాబాబు ఉన్నారు.



## ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్య

...ప్రధానోపాధ్యాయులు గురజాల ధనయ్య

చండూరు,9జూన్,ప్రభాతవార్త:



మండలంలో గల పడమటి తాళ్ల,కోటయ్యగూడెం గ్రామ పంచాయతీలో గల ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు గురజాల ధనయ్య ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు.గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందుతుందని,ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు కల్పిస్తున్న వసతులు,తదితర సౌకర్యాలను వివరిస్తూ ప్రభుత్వ పాఠశాలల్లోనే పిల్లలను చేర్పించాల్సిందిగా ఉపాధ్యాయులు తల్లిదండ్రులను కోరారు. లక్షలు ఖర్చుపెట్టి ప్రైవేటు పాఠశాలలో చేర్పించవద్దని ,ప్రభుత్వ బడులలో మాత్రమే పిల్లను చేర్పించాలని కోరారు. ప్రభుత్వం పాఠ్యపుస్తకాలు,యూనిఫాం అందిస్తుందని, మధ్యాహ్న భోజనం తదితర సౌకర్యాలను ప్రభుత్వం కల్పిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు నారిమల్ల నర్మద,విద్యార్థుల తల్లిదండ్రులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా పాల్వాయి గోవర్ధన్‌రెడ్డి ఏడవ వర్ధంతి


చండూరు రూరల్,9జూన్,ప్రభాతవార్త:



మాజి మంత్రి ,దివంగత రాజ్యసభ సభ్యులు పాల్వాయి గోవర్ధన్‌రెడ్డి 7వ వర్ధంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. చండూరు మండల కేంద్రంలోని ఆయన విగ్రహానికి బిఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు పాల్వాయి స్రవంతి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి కోసం ఆయన ఎంతో కృషి చేశారని వారి సేవలను కొనియాడారు.తన రాజకీయ జీవితంలో ఎప్పుడూ బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన ఆయన చివరకు ప్రజా సేవలోనే తుది శ్వాస విడిచారని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తోకల చంద్రకళ వెంకన్న,మున్సిపల్ కౌన్సిలర్లు కోడి వెంకన్న, అన్నేపర్తి శేఖర్,మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు రావిరాల నగేష్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మద్ది విఠల్‌రెడ్డి, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కొత్తపాటి సతీష్,రాష్ట్ర నాయకులు శిరశెట్టి శ్రీధర్‌బాబు, జిల్లా నాయకులు తెలుకుంట్ల జానయ్య, తెలుకుంట్ల చంద్రశేఖర్,పున్న సైదులు,రాపోలు జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ నాయకులు

చింతపల్లి,9జూన్,ప్రభాతవార్త:



చింతపల్లి మండలం గడియ గౌరారం గ్రామంలో పల్లపు నర్సింహ, సుజాత కుమార్తె అర్చన యువేందర్‌ల నూతన నూతన పట్టువస్త్రాలంకరణ మహోత్సవ వేడుకల్లో ఆదివారం మండల టిఆర్ఎస్ నాయకులు హాజరై చిన్నారులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఉజ్జిని విద్యాసాగర్‌రావు,మండల నాయకులు వరికుప్పల వెంకట్రాములు, పాపయ్య రాజశేఖర్, గండికోట వెంకటయ్య, వెంకట్రాములు, నరిసింహ, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ

మునగాల ప్రభాతవార్త:

విద్యార్థులకు నోటు పుస్తకాలను గ్రామస్తుడు వికారాబాద్ ఎస్పీ నంద్యాల కోటి రెడ్డి చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యాభివృద్ధికి గ్రామస్తులు సహకరించడం అభినంద నీయమన్నారు. మాధవరం గ్రామానికి చెందిన కనుగంటి రామరాజు జ్ఞాపకార్థంగా వారి కుమారులు కొనుగంటి వీర్రాజు, కొనుగాంటి వెంకటరాజు, మాధవరం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు రూ.50వేలు విలువ గలిగిన నోట్ బుక్స్ అందించారన్నారు. అనంతరం వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ యలక బిందు, నరేందర్ రెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ నాగమణి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నవీన్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ ఉద్యోగ సమాఖ్య సంఘం, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## వివిధ కేసుల్లో పట్టుబడిన వాహనాల వేలం

హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 9 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో వివిధ కేసుల్లో పట్టుబడిన 10 వాహనాలను జూన్ 11న హుజూర్‌నగర్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌లో జిల్లా ఎక్సైజ్ అధికారి ఆర్.లక్ష్మానాయక్ ఆధ్వర్యంలో వేలం నిర్వహించడం జరుగుతుందని హుజూర్‌నగర్ ఎక్సైజ్ సిఐ నాగార్జునరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వాహనాల వేలంలో పాల్గొనదలిచిన వారు అదేరోజు ఉదయం 9గం.లకు స్టేషన్‌లో ముందస్తు ధరావత్ చెల్లించి వేలంలో పాల్గొనాలని ఆయన తెలిపారు.

## ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం

మఠంపల్లి జూన్ 9 ప్రభాతవార్త



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీ నరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణ తంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం శ్రీలక్ష్మీనరసింహస్వామివారి గరుడ వాహనసేవలో భక్తులు పాల్గొని, కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామి వారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, కార్యనిర్వహణ అధికారి సిరి కొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మీనర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

మునుగోడు,9జూన్,ప్రభాతవార్త:



మునుగోడు పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త యాట సైదులు(48) అనారోగ్యంతో శనివారం మృతి చెందారు.ఈ విషయం తెలిసిన కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఆరెళ్ల సైదులు ముదిరాజ్ ఆదివారం మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.కుటుంబ సభ్యులను పరామర్శించి 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసి,మృతుని కుటుంబానికి మనోధైర్యం అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి స్ఫూర్తితోనే బాధలో ఉన్న కుటుంబాలకు తోచినంత సహాయం చేస్తున్నానని అన్నారు.కార్యక్రమంలో పందుల సంపత్,ఎరసాని యాదయ్య,రావిరాల కుమారస్వామి,రేవెల్లి మల్లేష్,యాట రామస్వామి, బీసం గంగరాజు,తదితరులు ఉన్నారు.

## మూడోసారి మోది ప్రధానిగా ప్రమాణస్వీకారంతో బిజెపి సంబరాలు

చింతపల్లి,9జూన్,ప్రభాతవార్త:



హ్యాట్రిక్ విజయాల మోది కమలదళం నేత నరేంద్రమోదీ మూడోసారి ప్రధానిగా ప్రమాణస్వీకారం చేసిన సందర్భంగా చింతపల్లి మండల కేంద్రంలో బిజెపి శ్రేణులు బాణాసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. సార్వత్రిక ఎన్నికల్లో భాజపా నేతృత్వంలోని ఎన్డీఏ కూటమిని విజయతీరాలకు చేర్చిన నరేంద్రమోదీ వరుసగా మూడోసారి మోది ప్రధానిగా ప్రమాణస్వీకారం చేసి,తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ తరువాత ఏ ప్రధాని వరుసగా మూడుసార్లు తమ సారథ్యంలోని పార్టీలను ఈ స్థాయిలో గెలిపించిన దాఖలాలు లేవని హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సముద్రాల నగేష్,వెన్న శేఖర్,బొడ్డు మహేష్,నాళ్ల శివకుమార్,మోర వెంకటరమణ, గజ్జ అభినవ్,పున్న భీమేష్,నల్ల సైదులు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట

పాలకుర్తి, జూన్ 9 (ప్రభాతవార్త) :



పాలకుర్తి మండలం చెన్నూరు గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా జడ్పీహెచ్ఎస్ చెన్నూరు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, జత్వత ఎంపీపీఎస్ చెన్నూరు ప్రధానోపాధ్యాయులు రాజిరెడ్డి ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా బడి ఈడు పిల్లలు అందరిని ప్రభుత్వ బడిలో చేర్పించాలని, ప్రభుత్వం అన్ని సౌకర్యాలు పాఠశాలలకు కల్పిస్తున్నదని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని ఐఎఫ్‌పీబీ టీవీల ద్వారా బోధన జరుగుతుందని, ఉచిత పాఠ్యపుస్తకాలు, మధ్యాహ్న భోజనం, ఉచిత యూనిఫామ్స్, ఉచిత నోట్‌బుక్స్, ఎన్ఎంఎంఎస్ స్కాలర్‌షిప్స్ మొదలైనవి ప్రభుత్వం కల్పిస్తుందని, దాత గంట రవీందర్ అన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీటీసీ కళింగరావు, నోడల్ ఆఫీసర్ పోతుగంటి నర్సయ్య, మాజీ ఎంపీపీ కారుపోతుల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ వెంకటయ్య, నాజర్ బాలల హక్కుల సంఘం ఏపీసీ చైర్‌పర్సన్ చింతకాయల శోభ, సభ్యులు మాజీ ఎస్ఎంసీ చైర్మన్లు, సభ్యులు, వార్డెన్ శ్రీనివాస్, ఉపాధ్యాయులు, శ్యాం సుందర్‌రావు, కవిత, శ్రీనివాస్, సాహె సుల్తానా, తల్లిదండ్రులు అంగన్‌వాడీ టీచర్లు, ఏఎన్ఎంస్, ఆశ వర్కర్లు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లా కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

జనగామ టౌన్, జూన్ 9 (ప్రభాతవార్త) :



జనగామ జిల్లా కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. జిల్లా అధ్యక్షుడిగా మెరుగు దేవరాజ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని అలాగే సెక్రటరీగా యాంసాని కృష్ణ, ట్రెజరర్‌గా దోర్నాల వెంకటేశ్వర్లును ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. ఈకార్యక్రమంలో వివిధ మండలాల అధ్యక్షులు, సెక్రటరీలు, కోశాధికారులు, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

## అక్షర యోధుడు రామోజీకి ఘనంగా నివాళి

రఘునాథపల్లి, జూన్ 9 (ప్రభాతవార్త) :

ఈనాడు గ్రూప్ సంస్థల అధినేత, అక్షర యోధుడు, పద్మవిభూషణ్ అవార్డు గ్రహీత రామోజీరావు అనారోగ్యంతో బాధపడుతూ శనివారం మృతిచెందాడు. ఆదివారం మండల కేంద్రంలోని అండర్‌పాస్ వద్ద జరిగిన సంతాప కార్యక్రమం రఘునాథపల్లి మండల ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు ఆకుల మహేష్ ఆధ్వర్యంలో నిర్వహించగా మండల పాత్రికేయులు నల్లబ్యాడ్జీలు ధరించి రామోజీరావు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం రెండునిముషాలు మౌనం పాటించి సంతాపం వ్యక్తంచేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు కోళ్లరవిగౌడ్, బీజేపీ నియోజకవర్గ నాయకుడు సాయిరెడ్డి విజయ భాస్కర్‌రెడ్డి, టీడీపీ మండల నాయకుడు మహ్మద్ జహంగీర్, ప్రెస్‌క్లబ్ మండల ప్రధాన కార్యదర్శి కందుల అనిల్‌కుమార్, కోశాధికారి కొన్నె సతీష్, మేకల రవీందర్, మహ్మద్ దస్తగిరి, సుంకరి శ్రీనివాస్, నాసగోని శ్రీనివాస్,మోదుగు శ్రీనివాస్, బొల్లం రంజిత్, రాసమల్ల మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.



## అన్నిరకాల మందులు అందుబాటులో ఉన్నాయి

- సీజనల్ వ్యాధుల నివారణకు జాగ్రత్తలే ప్రధానం
- మణుగూరు ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సునీల్

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 9 :



ప్రజలకు కావాల్సిన అన్నిరకాల మందులు ఆస్పత్రిలో అందుబాటులో ఉన్నాయని, సీజనల్ వ్యాధుల నివారణకు జాగ్రత్తలే ప్రధానమని, ప్రజలు ఆందోళన చెందకుండా అవగాహన పెంచుకోవాలని మణుగూరు ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సునీల్ అన్నారు. ఆయన ఆదివారం ప్రభాతవార్తతో మాట్లాడారు. వర్షాలు వస్తున్నందున సీజనల్ వ్యాధుల నివారణకు జాగ్రత్తలే ప్రధానమని, ప్రజలు ఆందోళనపడకుండా అవగాహన పెంచుకోవాలన్నారు. ఇప్పటికి మూడు మలేరియా కేసులు నమోదయ్యాయని, పినపాక మండలం నుంచి మలేరియా కేసులు వచ్చాయన్నారు. పరిసరాల పరిశుభ్రతతో దోమలను నివారించవచ్చు న్నారు. ఆస్పత్రిలో 9మంది డాక్టర్లు ఉన్నారని, ఆరుగురు ఎంబీబీఎస్ డాక్టర్లు, ముగ్గురు స్పెషలిస్ట్‌లు అందుబాటులో ఉన్నారన్నారు. అత్యవసరమైన మందులు అవసరమైతే బయటి నుంచి తీసుకువస్తున్నామన్నారు. ఇప్పటికే ప్రతిరోజు 250 నుంచి 300ల వరకు ఔట్‌పేషెంట్లు వస్తున్నారని అన్నారు. పాముకాటు, కుక్కకాటుకు అవసరమైన మందులు కూడా అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రతినెల 50వరకు ప్రసవాలు చేస్తున్నామన్నారు. ముఖ్యంగా ఒక జనరేటర్ అవసరముందని అన్నారు. అంబులెన్స్‌కు డ్రైవర్ అవసరం కూడా ఉందన్నారు. ప్రజలు వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో సీజనల్ వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. జ్వరం, దగ్గు, విరోచనాలు, నీరసం, వాంతులు వంటి లక్షణాలు ఉంటే వెంటనే ఆస్పత్రికి రావాలన్నారు. అన్నిరకాల వైద్యపరీక్షలను ఆస్పత్రిలో నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయసమ్మేళనం

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 9 :

మణుగూరు జడ్పీ కోఎడ్యుకేషన్ హైస్కూల్ నందు 2011-12 పదవ తరగతి పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. 13ఏళ్ల తర్వాత అందరూ ఒకే వేదికపై కలుసుకొని పాతజ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఒకరికొకరు యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఎవరికి ఏకష్టం వచ్చినా అందరం కలిసికట్టుగా ఉందామని నిర్ణయించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్, పటేల్, చారీ, నాగభూషణ్, రాంరెడ్డి, పూర్వవిద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## విజయోత్సవ సంబరాలు

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 9 :

మణుగూరు పట్టణంలో బీజేపీ, జనసేన, టీడీపీ, ఎమ్మార్పీఎస్ సంయుక్త ఆధ్వర్యంలో నాయకులు ఆదివారం విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. ఎన్డీఏ కూటమితో నరేంద్రమోడీ మూడవసారి ప్రధానమంత్రి అయిన నేపథ్యంలో ఆనందంతో సంబరాలు జరుపుకున్నారు. మణుగూరు పట్టణంలో భారీర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జంపన సీతారామరాజు, పున్నం భిక్షపతి, ఈసాల వెంకటేశ్వర్లు, భోగ చందర్‌రావు, ముత్యాల వెంకటేశ్వర్లు, ఎం.శ్రీనివాసరావు, రమణయ్య, లింగంపల్లి రమేష్‌తో పాటు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అటవీ అధికారులపై చర్యలు తీసుకోవాలి

- జీడీపీ జాయతీ కార్యదర్శి సోడే వెంకటేశ్వర్లు

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 9 :

పినపాక ఏజెన్సీలోని కాచనపల్లిలో అటవీశాఖ అధికారులు తవ్వుతున్న కందకాలను వెంటనే నిలుపుదల చేయాలని, ఆదివాసీలను హక్కులకు దూరంచేసే అటవీ అధికారులపై చర్యలు తీసుకోవాలని గోండ్వానా దండకారణ్య పార్టీ(జీడీపీ) జాతీయ కార్యదర్శి, మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జి సోడే వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన ఆదివారం మణుగూరులో ఏర్పాటుచేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఆదివాసీలు పోడు వ్యవసాయం చేస్తున్న భూములలో ఫారెస్ట్ అధికారులు అక్రమంగా కందకాలు తవ్వుతున్నారని అన్నారు. ఆదివాసీ చట్టాలను అమలుచేస్తూ వారి అభిప్రాయాలను గౌరవిస్తూ ముందుకెళ్లాల్సిన అధికారులు అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారన్నారు. కొందరు అటవీశాఖ అధికారులు అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారని, ఎప్పటినుంచో పోడు చేసుకుంటున్న భూముల్లో కందకాలు తవ్వించడం సరైన పద్ధతి కాదన్నారు. ఈ సమావేశంలో జీడీపీ రాష్ట్ర నాయకులు వజ్జా జ్యోతిబసు, వజ్జా సురేష్, సోడె రవికుమార్, నాగరాజు, వినయ్ పాల్గొన్నారు.

## ముగిసిన వాసవి వనిత క్లబ్‌ల చలివేంద్రం

నేరేడుచర్ల జూన్ 9 ప్రభాతవార్త



నేరేడుచర్ల వాసవి వనితా క్లబ్‌ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేసవి చలివేంద్రం వద్ద గత 40 రోజులుగా తాగునీరు, మజ్జిగ, పులిహోర, దద్దోజనం ఉచితంగా పంపిణీ చేసి నేటితో ముగించారు. బాటసారుల, చిరు వ్యాపారుల, స్థానిక ప్రజల వేసవి దాహార్తిని తీర్చేందుకు స్థానిక ప్రధాన కూడలిలో ఏర్పాటు చేసిన తీరు, నిరంతర చలివేంద్రం క్లబ్ సభ్యులు పెళ్లిరోజు, పుట్టిన రోజు వేడుకలను పురస్కరించుకొని చల్లటి మంచినీటితోపాటు మజ్జిగ, పులిహోర, దద్దోజనం నిరంతరంగా పంపిణీ చేశారు. చివరిరోజు ఆదివారం కీ.శే.రాచకొండ వెంకటరామయ్య ధర్మపత్ని జ్ఞాపకార్థం రాచకొండ శ్రీనివాసరావు ధర్మపత్ని పావని పులిహోర అందించగా జోన్‌చైర్మన్ కొత్త లక్ష్మణ్ దర్మపత్ని పద్మ, కూతుళ్లు, అల్లుళ్లు, పాలిశెట్టి శరస్, వాసంతి, బంకాపురం సాయితేజ, ప్రియాంక, మాదురిలు, కొట్టు మూర్తి అజయ్, లక్ష్మి దంపతులు యువాన్ను, సువాస్సు కుమారుల ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీకి సహకారం అందజేశారు. ఈ కార్యక్రమంలో వాసవి వనితా క్లబ్ ప్రధాన కార్యదర్శులుజూలూరు అశోక్, చెరుకు కవిత, కోశాధికారులు తాళ్లూరి శ్రీనివాస్, సోమప్ప దేవాలయం మాజీ చైర్మన్ రాచకొండ శ్రీనివాసరావు, గోళ్ల సుధాకర్, ఊటూరి నటరాజు, తడకమళ్ల పరమేశం, గోపాలకృష్ణ, వాసు, రాము, మధు, రవికుమార్, శ్రీనివాస్, కిషన్, ఒరుగంటి శ్రీనివాస్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రామోజీరావుకు ఘనంగా నివాళులు

జనగామ టౌన్, జూన్ 9 (ప్రభాతవార్త) :



ఈనాడు గ్రూప్ సంస్థల అధినేత, పద్మవిభూషణ్ అవార్డు గ్రహీత రామోజీరావు అనారోగ్యంతో బాధపడుతూ శనివారం తుదిశ్వాస విడిచారు. ఆదివారం జనగామ జిల్లాకేంద్రంలోని జనగామ ఆర్టీసీ చౌరస్తాలో సంతాప కార్యక్రమంలో జనగామ పాత్రికేయులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం రెండునిముషాలు మౌనంపాటించి సంతాపం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జనగామ జిల్లాకేంద్రంలోని పాత్రికేయులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని ప్రొ.కోదండరాం పరామర్శ

తరిగొప్పుల, జూన్ 9 (ప్రభాతవార్త) :

మండలంలోని అక్కరాజుపల్లి గ్రామానికి చెందిన జాయింట్ యాక్షన్ కమిటీ లీడర్ బైరి రమేష్ తండ్రి మరణించగా సమాచారం అందుకున్న జాయింట్ యాక్షన్ కమిటీ అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం ఆదివారం మధ్యాహ్నం గ్రామానికి చేరుకొని పోచయ్య మృతదేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సంతాపాన్ని తెలియచేశారు. కార్యక్రమంలో గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ

రఘునాథపల్లి, జూన్ 9 (ప్రభాతవార్త) :

మండలంలోని బానాజీపేట గ్రామానికి చెందిన చెరుకు గౌరయ్య ఇటీవల మరణించగా సమాచారం అందుకున్న నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య ఆదివారం గ్రామానికి చేరుకుని గౌరయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సంతాపాన్ని తెలియచేశారు. కార్యక్రమంలో రఘునాథపల్లి మాజీ ఎంపీపీ వై.కుమార్‌గౌడ్, జనగామ మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ ముసిపట్ల విజయ్, డైరెక్టర్ నూనెముంతల యాకస్వామి, మాజీ డైరెక్టర్ కొడిదేటి శంకర్, పార్టీ మండల యూత్ అధ్యక్షుడు దుబ్బాక హరీష్, గైని శ్రీనివాస్, గ్రామశాఖ అధ్యక్షుడు చాట్ల శ్రీను, చెరుకు భిక్షపతి, చెరుకు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ఫిట్ నెస్ పక్కా ఉండాలి

## కాలం చెల్లిన బస్సులు నడపొద్దు

## సామర్థ్య పరీక్షలకు పంపడంలో జాప్యం

## యాజమాన్యాలకు నోటీసులు ఇచ్చేందుకు చర్యలు

## ఫిట్ నెస్ పరిశీలనకు 12 నుండి స్పెషల్ డ్రైవ్



ప్రభాతవార్త, సూర్యాపేట:

వేసవి సెలవులు అనంతరం పాఠశాలలను ఈనెల 12న పున ప్రారంభించనున్నారు. ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలు ఇప్పటికే ప్రచార పర్వం ముగించారు. పిల్లలను పాఠశాలల్లో చేర్పించాలని, ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులు ఇంటింటి ప్రచారం నిర్వహించి ఎట్టకేలకు విద్యార్థులను చేర్పించుకోవడంలో కొంత సఫలీకృతమయ్యారు. విద్యార్థులకు పలు హామీలను ఇచ్చి తల్లిదండ్రులను ఒప్పించి పాఠశాలల్లో చేర్పించారు. ఈ తతంగం ప్రతి ఏటా జరుగుతూనే ఉంది. పిల్లల ఇంటి వద్దకు బస్సులను పంపిస్తామని, ఏమాత్రం ఇబ్బందులు పడాల్సిన పనిలేదని హామీలు ఇస్తూ ప్రచారాలు చేపట్టిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలు ప్రతి సంవత్సరం పాఠశాలలు ప్రారంభం నాటికి నడిపే బస్సులకు సామర్థ్య పరీక్షలు చేయించుకోవాలి. ఫిట్నెస్ సర్టిఫికెట్స్ రవాణా శాఖ అధికారుల నుండి తీసుకోవాల్సి ఉంటుంది. కాలం చెల్లిన బస్సులను నడపకుండా చూసేందుకు గాను ఫిట్నెస్ పరీక్షలు తప్పనిసరిగా నిర్వహించాలి. ఇప్పటికే రవాణా శాఖ అధికారులు ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలకు అవగాహన కల్పిస్తున్నారు. పాఠశాలల పున ప్రారంభం నాటికి బస్సులను సామర్థ్య పరీక్షలు నిర్వహించి సర్టిఫికెట్లను తీసుకోవాలని సూచిస్తున్నారు. అయినప్పటికీ పలు యాజమాన్యాలు జాప్యం చేస్తుండడంతో నోటీసులు ఇచ్చేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు. మరో రెండు రోజులు అయితే విద్యా సంవత్సరం ప్రారంభం కానుంది. ప్రైవేటు పాఠశాలలకు విద్యార్థులు ప్రారంభం రోజునే తరగతులకు హాజరు కావడం సర్వసాధారణం. ఈ క్రమంలో ముందుగానే యాజమాన్యాలు బస్సులకు సామర్థ్య పరీక్షలను పూర్తి చేయించి సిద్ధం చేసుకోవాలి. కొందరు ఈ విషయంలో జాప్యం చేస్తుండడంతో అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఈనెల 12 నుంచి రవాణా శాఖ ప్రత్యేక డ్రైవ్ నిర్వహించేందుకు నిర్ణయించింది. ఫిట్నెస్ లేకుండా రోడ్డుపైకి వచ్చే వాహనాలకు తనిఖీ చేస్తూ లోపాలు ఉంటే జరిమానా విధించేందుకు వెనకాడేది లేదని రవాణా శాఖ అధికారులు అంటున్నారు. కొందరు ఫిట్నెస్ కార్యక్రమాన్ని పూర్తి చేసుకున్నారు. మరికొందరు ఒకటి రెండు రోజులు ముందు పంపుదామని ఆలోచనలు ఉన్నారు. అందరూ ఒకేసారి వస్తే సామర్థ్య పరీక్షలు నిర్వహించాలంటే అధికారులకు ఇబ్బందిగా మారుతుంది. ప్రతి సంవత్సరం సామర్థ్య పరీక్షలు పాఠశాలలు ప్రారంభానికి ముందే చేయించాలి. పలువురు జాప్యం చేస్తుండడంతో అధికారులు చర్యలకు దిగుతున్నారు. ప్రతి సంవత్సరం కొత్తగా ఎన్నో విద్యాసంస్థలు వెలుస్తున్నాయి. పలువురు నిరుద్యోగులు కలిసి విద్యాసంస్థను స్థాపించడం ఆ తర్వాత విద్యార్థులను చేర్పించేందుకు రకరకాల హామీలు ఇవ్వడం సర్వసాధారణమైంది. ఈ క్రమంలో పాఠశాలల సంఖ్య, బస్సుల సంఖ్య కూడా పెరుగుతుంది. ప్రైవేటు విద్యకు విద్యార్థులు ఆకర్షితులయ్యేలా యాజమాన్యాలు వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్నారు. ఈ క్రమంలో తల్లిదండ్రులు కూడా ఆకర్షితులై పిల్లలను ప్రైవేటు పాఠశాలల్లో చేర్పించేందుకు ముందుకు వస్తున్నారు. రవాణా శాఖ నిబంధనల ప్రకారం బస్సుల్లో అమలు చేయాల్సిన విధానాలను యాజమాన్యాలు విస్మరిస్తున్నాయని విమర్శలు వస్తున్నాయి. బస్సుల్లో ప్రథమ చికిత్స కిట్లు లేకపోవడం, టైర్లు అరిగిపోవడం తదితర లోపాలు కొట్టొచ్చినట్లు కనిపిస్తున్నాయి. వీటన్నిటిని పరిశీలించిన మీదట రవాణా శాఖ అధికారులు ఫిట్నెస్ సర్టిఫికెట్ ఇవ్వాల్సి ఉంటుంది. కార్పొరేట్ విద్యాసంస్థల్లో అధిక సంఖ్యలో బస్సులు ఉంటాయి. ఎక్కువ శాతం లోపాలు బస్సుల్లో ఉన్నట్లయితే ఫిట్నెస్ సర్టిఫికెట్లు మాత్రం ఇవ్వడం లేదు. ఒకవేళ ఇస్తే తర్వాత జరిగే పరిణామాలకు అధికారులు, యాజమాన్యాలు బాధ్యులు కావాల్సి వస్తుంది. ఈ నేపథ్యంలో అధికారులు కూడా మరింత జాగ్రత్త పడుతూ ఫిట్నెస్ విషయంలో అన్ని కోణాల్లో పరిశీలిస్తున్నారు. కొన్ని బస్సుల్లో ఇండికేటర్లు కూడా సరిగా లేకపోవడం, కొన్ని బస్సులు అద్దాలు పగలడం కనిపిస్తున్నాయి. వాస్తవంగా వాహన జీవితకాలము 15 సంవత్సరాలు. రవాణా శాఖ నిబంధనల ప్రకారం వాహనాల జీవిత కాలం పూర్తి కాగానే స్క్రాప్‌గా మార్చాలి. కానీ పలుచోట్ల యాజమాన్యాలు మరమ్మతులు జరిపించి నడిపిస్తున్నారు. అనుకోకుండా ప్రమాదాలు చోటు చేసుకుంటే విద్యార్థులు నష్టపోవాల్సి ఉంటుంది. తద్వారా యాజమాన్యాలు కూడా ఇబ్బందులు పడాల్సి వస్తుంది. ఈ క్రమంలో జీవితకాలము గడిచిన వాహనాలను నడిపి ప్రాణాల మీదికి కొని తెచ్చుకోవద్దని రవాణా శాఖ అధికారులు పదే పదే చెబుతున్నారు. యాజమాన్యాలు పెడచెవిన పడితే జరగబోయే పరిణామాలకు వారే బాధ్యులు కావాల్సి వస్తుంది. రాష్ట్రంలో 33 జిల్లాలు ఉన్నాయి. 23,824 విద్యాసంస్థల బస్సులు ఉన్నట్లు అధికారులు పేర్కొంటున్నారు. ప్రతి జిల్లాలో ప్రైవేట్ విద్యాసంస్థలు ఉండడం, బస్సులు నడపడం సర్వసాధారణం. ఇప్పటికీ పూర్తిస్థాయిలో ఫిట్నెస్ పరీక్షలు నిర్వహించి సర్టిఫికెట్లను తీసుకోలేదని విమర్శలు వస్తున్నాయి. కాలం చెల్లిన బస్సులను కూడా రవాణా శాఖ అధికారులు గుర్తిస్తున్నారు. ఈ మేరకు ఈనెల 12 నుంచి స్పెషల్ డ్రైవ్ చేపట్టి లోపాలు ఉంటే జరిమానాలు విధించి యాజమాన్యాలపై తగిన చర్యలు తీసుకునేలా కార్యాచరణ ప్రణాళికను రూపొందించారు. నిబంధనలు పాటించకపోతే కఠిన చర్యలు తప్పవంటున్నారు. ఈసారి ప్రైవేట్ విద్యాసంస్థల్లో యూనిఫాం, బూట్లు, పుస్తకాలు అమ్మ వద్దని ప్రభుత్వము ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసిందే. విద్యార్థుల నుండి అధిక మొత్తంలో వసూలు చేస్తున్నారని ఆరోపణలనే పథ్యంలో యూనిఫామ్, బూట్లు తదితర సామాగ్రిని అమ్మ వద్దని ప్రభుత్వము జారీ చేసిన ఉత్తర్వుల్లో పేర్కొంది. ప్రభుత్వము, అధికారులు ప్రైవేట్ విద్యాసంస్థలపై గట్టిగా ఉంచారు. ప్రభుత్వ విద్యా సంస్థలను బలోపేతం చేయాలంటే కొన్ని చర్యలు తీసుకోక తప్పదం లేదు. ఇప్పటికే ప్రభుత్వము ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు మన ఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా పాఠశాలల్లో ఎన్నో సౌకర్యాలను కల్పిస్తున్నారు. మూతబడిన పాఠశాలలను సైతం తెరిపించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ప్రతి గ్రామంలో ప్రభుత్వ పాఠశాల ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యం, ఈ నేపథ్యంలో మూతబడిన పాఠశాలలను సైతం తెరిపిస్తున్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలల్లో పూర్తిస్థాయి సౌకర్యాలు కల్పిస్తున్నారు. మధ్యాహ్న భోజనం అమలు చేస్తున్నారు. ఉచితంగా యూనిఫామ్, పాఠ్యపుస్తకాలు అందజేస్తున్నారు. మరెన్నో కార్యక్రమాలను చేపడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు కృషి చేస్తున్నారు. ఆంగ్ల మాధ్యమాన్ని సమర్థవంతంగా అమలు చేసేందుకు చర్యలు చేపట్టారు. ప్రభుత్వ విద్యను ప్రోత్సహించేందుకు కంకణం కట్టుకున్నారు. ఈ క్రమంలో ప్రైవేటు పాఠశాలలపై మరింత నిగ ఉంచారు.

# లక్ష్యసాధనకు దూరంలో ఎత్తిపోతలు

### రైతుల్లో కొరవడిన సమన్వయ లోపం

### ఎత్తిపోతలను ప్రభుత్వమే నిర్వహించాలి

### నేడు లిఫ్టులపై మంత్రి ఉత్తమ్ సమీక్ష

ప్రభాతవార్త, సూర్యాపేట:

పల్లె సీమలను పసిడిమయంగా మార్చేందుకు, బీడు భూములకు మహర్దశ కల్పించేందుకు ఉన్నత లక్ష్యంతో ఎత్తిపోతల పథకాలను నిర్మించారు. నాగార్జునసాగర్ ఎడమ కాలువపై 57 ఎత్తిపోతల పథకాలు ఉన్నాయి. ఎక్కువగా హుజూర్‌నగర్, కోదాడ నియోజకవర్గాలలో ఈ పథకాల నిర్మాణం జరిగింది. కాల్వ చివరి భూములకు నీరు అందించేందుకు, బీడు భూములను సస్యశ్యామలం చేసేందుకు ఈ పథకాలను కోట్లాది రూపాయలు వెచ్చించి నిర్మించారు. మొదట్లో ప్రభుత్వము ఈ పథకాలను నిర్వహించింది. రాను రాను నిర్వహణ బాధ్యత రైతులకు, రైతు కమిటీలకు అప్పగించడంతో ఆశించిన లక్ష్యం నెరవేరడం లేదు. రైతుల మధ్య సమన్వయము లోపించటం ప్రధాన కారణంగా చెప్పవచ్చు. విద్యుత్ మోటార్లు మరమ్మతులు జరిపించాలన్న, మేజర్ పనులు పూర్తిగా విం‌పాలన్న డబ్బుతో పని. రైతులకు వ్యవసాయమే భారంగా పరిణమించిన తరుణంలో ఎత్తిపోతల పథకాలను నిర్వహించాలంటే ఇబ్బందిగా మారింది. 2014 నుండి ఈ పథకాలను ఐడిసి, ఎన్ఎస్పి శాఖల ఆధీనంలో ఉన్నాయి. అధికారులు పర్యవేక్షణ చేయడం తప్ప రైతులను సమన్వయ పరిచి పథకాలను నిర్వహించాలంటే వారికి కూడా ఇబ్బందిగానే మారింది. వివిధ పార్టీల నాయకులు, రైతులు ఎత్తిపోతల పథకాలను ప్రభుత్వమే నిర్వహించాలని ఆందోళనలు చేపట్టిన సంగతి తెలిసిందే. పథకాల కింద నిర్దేశించిన ఎకరాలకు నిరంతరకపోవడంతో లక్ష్యము నెరవేరడం లేదు. నిర్మాణ డిజైన్లు లోపాలు చోటు చేసుకోవమే ఇందుకు కారణం అంటున్నారు. నడిగూడెం మండలంలో ఎల్ 34 ఎత్తిపోతల పథకం కింద 600 ఎకరాలు సాగు లక్ష్యంగా నిర్ణయించారు. కేవలము 150 నుంచి 200 ఎకరాలు మాత్రమే సాగు అవుతుంది. మిగిలిన ఎకరాల రైతులు ప్రత్యామ్నాయ మార్గాలపై ఆధారపడాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ క్రమంలో ఎత్తిపోతల పథకాల్లో లోపాలను సవరించి సక్రమంగా పనిచేసేలా చర్యలు తీసుకునేందుకు రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి నల్లమాద ఉత్తంకుమార్ రెడ్డి నడుం బిగించారు. ఆయన ఇరిగేషన్ మంత్రిగా బాధ్యతలు స్వీకరించగానే ఎత్తిపోతల పథకాలకు మహర్దశ కలుగుతుందని ప్రతి ఒక్కరు భావించారు. ఈ క్రమంలోనే నేడు హుజూర్నగర్, కోదాడ నియోజకవర్గాలలోని ఎత్తిపోతల పథకాలపై కోదాడలో సమీక్ష సమావేశం నిర్వహించనున్నారు. మంత్రి ఉత్తంతోపాటు ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి, ఇరిగేషన్ శాఖ అధికారులు హాజరుకానున్నారు. హుజూర్నగర్ నియోజకవర్గంలో 35 ఎత్తిపోతల పథకాలు ఉన్నాయి. కోదాడ నియోజకవర్గంలో 19 పథకాలు ఉన్నాయి. కొన్ని పథకాలు సాగర్ ఎడమ కాలువపై మరికొన్ని కృష్ణా నదిపై, పాలేరు వాగుపై నిర్మించారు. ఎక్కువగా ఉత్తంకుమార్ రెడ్డి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడే ఈ పథకాలను నిర్మించడం జరిగింది. ప్రస్తుతము నడుస్తున్న పథకాలలో డిజైన్ లోపాలను సవరించి రైతులకు పూర్తి న్యాయం చేసేందుకు గాను సమీక్ష సమావేశంలో మంత్రి ఉత్తం చర్చించనున్నారు. కొత్త పథకాల మంజూరుకు కూడా ప్రతిపాదనలు స్వీకరించనున్నారు. ఈ పథకాల నిర్వహణకు గతంలో టెక్నికల్ సిబ్బంది లేరు. రైతు కమిటీలకు మద్దతుగా ఒక్కొక్క పథకానికి లిఫ్ట్ ఆపరేటర్, ఎలక్ట్రీషియన్, ఫిట్టర్లను కాంట్రాక్ట్ పద్ధతిపై నియమించేందుకు మంత్రి ప్రయత్నిస్తున్నారు. ఈ విషయాన్ని కూడా సమావేశంలో చర్చించనున్నారు. పనిచేయని మోటార్లు, దెబ్బతిన్న పైపులు, చేపట్టాల్సిన మరమ్మతులు తదితర అంశాలు సమావేశంలో చర్చించి నిధులు మంజూరు చేయించి పనులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకోనున్నారు. వానాకాలం సీజన్ ప్రారంభమయ్యే నాటికి యుద్ధ ప్రాతిపదికపై పనులు పూర్తిగా వించే దిశగా మంత్రి ప్రణాళికతో ముందుకు సాగుతున్నారు. కోదాడ నియోజకవర్గాల నుండి ఒక్కొక్క లిఫ్ట్ పరిధిలో ఐదు నుంచి పదిమంది రైతులు, ప్రజాప్రతినిధులు సమీక్ష సమావేశానికి హాజరుకావాలని, తగిన సూచనలు సలహాలు ఇవ్వాలని మంత్రి కోరారు. ఎత్తిపోతల పథకాలన్నీ పూర్తిస్థాయి సామర్థ్యంతో నిర్వహించేందుకు, కొత్త పథకాలను మంజూరు చేయించి రైతుల ఇబ్బందులను తీర్చేందుకు మంత్రి చర్యలు తీసుకుంటున్నారు. నేడు మధ్యాహ్నము రెండు గంటలకు కోదాడలో నిర్వహించే సమీక్ష సమావేశానికి రైతులు, ప్రజాప్రతినిధులు హాజరు కానున్నారు.

# పరీక్షా కేంద్రాల వద్ద బందోబస్తు

ప్రభాతవార్త, సూర్యాపేట:

సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఆదివారం జరిగిన గ్రూప్ 1 పరీక్ష కేంద్రాల వద్ద గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎస్పీ రాహుల్ హెగ్డే పర్యవేక్షణలో బందోబస్తును అదనపు ఎస్పి నాగేశ్వరరావు పరిశీలించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా జాగ్రత్తలు తీసుకున్నట్లు ఆయన తెలిపారు. 144 సెక్షన్ కేంద్రాల వద్ద అమలు చేసి పరీక్ష పకడ్బందీగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ముడు అదనపు ఎస్పి జనార్ధన్ రెడ్డి పాల్గొన్నారు.



# ఆలయాలు మానసిక ప్రశాంతతకు నిలయాలు

## ఎమ్మెల్యే వేముల వీరేశం

చిట్యాల రూరల్, జూన్ 09, ప్రభాతవార్త:

దేవాలయాలు మానసిక ప్రశాంతతకు నిలయాలని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. చిట్యాల మండలంలోని పెద్దకాపర్తి గ్రామంలో బొడ్రాయి వార్షికోత్సవం, కోట మైసమ్మ, కట్టమైసమ్మ, మారెమ్మ తల్లి ఆలయాల్లో వార్షికోత్సవాలను ఆదివారం గ్రామస్తులు భక్తి శ్రద్ధలతో వైభవంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా బొడ్రాయితో పాటు ఆయా ఆలయాల వద్ద జరిగిన పూజా కార్యక్రమాలలో ఎమ్మెల్యే పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో నిర్వహించుకునే పండగలతో గ్రామస్తులలో ఐకమత్యం నెలకొంటుందన్నారు. ఆలయాలు భారత సంస్కృతి సాంప్రదాయాలకు తార్కాణాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిట్యాల మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాటం వెంకటేశం, డిసిసి మాజీ ఉపాధ్యక్షుడు కందిమళ్ళ శిశుపాల్‌రెడ్డి, డిసిసి కార్యదర్శి పోకల దేవదాస్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీనర్సింహ, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు నీలకంఠం లింగస్వామి, మాజీ సర్పంచులు అంతటి వెంకటేష్‌గౌడ్, దేశబోయిన మల్లమ్మ, అద్దెల లింగారెడ్డి, మాజీ ఎంపిటిసి ఎద్దులపురి కృష్ణ, నాయకులు అంతటి నర్సింహ గౌడ్, ఒర్సు రాజు, నూతి వెంకటేషం, తెల్సూరి సైదులు, మారగోని ఆంజనేయులు, వనమా వెంకటేశ్వర్లు, కుక్కల మోహన్, కోనేటి యాదగిరి, బెల్లి సత్తయ్య, కాటం గణేష్, సిల్వేరు శేఖర్ పాల్గొన్నారు.



# కాగితాల్లో లెక్కలు .. కనిపించని మొక్కలు

**తరిగిపోతున్న కోట్లాదిరూపాయల ప్రజాధనం**

**లక్ష్యం గణం ... నిర్వహణలో అలసత్వం**

**నీరు గారిపోతున్న హరితహారం**

**కొట్టొచ్చినట్లు కనిపిస్తున్న అధికారుల పర్యవేక్షణ**




భువనగిరి, ప్రభాతవార్త : ప్రతి ఏటా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా గత 10 యేండ్లుగా హరితహారం కార్యక్రమానికి కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్న అధికారుల అలసత్వంతో క్షేత్రస్థాయిలో నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోలేకపోతున్నాయి. తెలంగాణ ప్రభుత్వం జూలై 3న అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి తెలంగాణ హరితహారం కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారం పథకం నిర్వహణ కొరవడం యాదాద్రి జిల్లాలో అబాసు పాలవుతుందన్న ఆరోపణలు బలంగా ఉన్నాయి. నాటిన మొక్కలు కాగితాల్లోనే తప్ప క్షేత్రస్థాయిలో కనిపించడం లేదు. మొక్కలు నాటడంలో ఉత్సాహం చూపిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు సంరక్షణలను విస్మరిస్తున్నారు. ప్రభుత్వం ప్రతి ఏటా హరితహారం కార్యక్రమం పేరిట ఖర్చు చేస్తున్న ప్రజాధనం వృధా అవుతుందే తప్ప నిర్దేశించిన లక్ష్యాలను నెరవేరడం లేదు. నాటిన మొక్కలు అధికారుల గణాంకాల్లో మాత్రం పెరుగుతున్నట్లు, వాటి సంరక్షణ పేరిట ప్రజాధనం నీళ్ళలా కరిగిపోతుందే తప్ప క్షేత్రస్థాయిలో మాత్రం నాటిన మొక్కల్లో కనీసం 50 శాతం కనిపించిన దాఖలాలు యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని అనేక గ్రామాలు ఉన్నాయి. ఇదిలా ఉండగా ... యాదాద్రి భువనగిరి జిల్లాలో భౌగోలిక విస్తీర్ణం 3255 చదరపు కిలోమీటర్ల ఉండగా ... అందులో 3.64 శాతం అనగా 118.63 చదరపు కిలోమీటర్లు మాత్రమే అటవీ ప్రాంతం విస్తరించిందని, అవి కూడా చాలా వరకు సారాహీనమైన రాళ్ళు, గుట్టలతో కూడి ఉన్నట్లు అధికారుల గణాంకాలు వెల్లడిస్తున్నాయి. జిల్లాలో 17 మండలాలు ఉండగా కేవలం 9 మండలాల్లో మాత్రమే అటవీ ప్రాంతం ఆశించిన స్థాయిలో విస్తరించి ఉన్నట్లు అధికారుల గణంకాలు వెల్లడిస్తున్నాయి. ఇట్టి అటవీ ప్రాంతాన్ని 53 బ్లాక్‌లుగా విస్తరించి 3 రేంజీలుగా, 10 సెక్షన్‌లుగా, 23 బీట్‌లుగా విభజించారు. ప్రభుత్వం 2015 నుంచి 2023 వరకు నిర్వహించిన హరితహారం కార్యక్రమంలో 40.571 లక్షల మొక్కలను నాటినట్లు అటవీ శాఖ అధికారుల రికార్డులు వెల్లడిస్తున్నాయి. అవి కూడా 888.8 హెక్టార్‌లలో నాటినట్లు అధికారులు వెల్లడిస్తుండగా 2023లో 20.74లక్షల మొక్కలు నాటినట్లు గణాంకాలు వెల్లడి అవుతున్నాయి. ఇదిలా ఉండగా ... 2015వ సంవత్సరంలో యాదాద్రి జిల్లాలో అటవీ శాఖ పరిధిలో 0.77లక్షలు, ఇతర శాఖల పర్యవేక్షణలో 32.85లక్షలు, 2006లో అటవీ శాఖ ఆధ్వర్యంలో 1.40లక్షలు, ఇతర శాఖల పర్యవేక్షణలో 71.638, 2017లో అటవీ శాఖ ఆధ్వర్యంలో 1.851లక్ష్యం, ఇతర శాఖల ఆధ్వర్యంలో 113.129లక్షలు, 2018లో అటవీ శాఖ ఆధ్వర్యంలో 5.38లక్షలు, ఇతర శాఖల ఆధ్వర్యంలో 80.568లక్షలు, 2019లో 14.71లక్షలు, ఇతర శాఖల ఆధ్వర్యంలో 55.40లక్షలు, 2020లో అటవీ శాఖ ఆధ్వర్యంలో 7.88లక్షలు, ఇతర శాఖల ఆధ్వర్యంలో 41.74లక్షలు, 2021వ సంవత్సరంలో అటవీ శాఖ ఆధ్వర్యంలో 30.57 లక్షలు, ఇతర శాఖల ఆధ్వర్యంలో 24.25లక్షలు, 2022వ సంవత్సరంలో అటవీ శాఖ ఆధ్వర్యంలో 5.01 లక్షలు, ఇతర శాఖల ఆధ్వర్యంలో 25.38లక్షల మొక్కలు నాటినట్లు అధికారుల







గణాంకాలు స్పష్టంగా పేర్కొంటున్నారు. 2023వ సంవత్సరంలో అటవీ శాఖ ఆధ్వర్యంలో 2.25లక్షలు, ఇతర శాఖల ఆద్వర్యంలో 20.74లక్షల మొక్కలు నాటగా .. ప్రస్తుత సంవత్సరంలో 10.019 మొక్కలు నాటాలని లక్ష్యంగా నిర్ణయించుకున్నారు. ఇప్పటికి 9 విడతలు హరితహారం కార్యక్రమాన్ని నిర్వహించి కోట్లలో మొక్కలు నాటినట్లు, వాటి నిర్వహన పేరిట వందల కోట్లు ప్రజాధనాన్ని ఖర్చు చేసిన సంరక్షణలో వాటిని కాపాడడానికి పక్కా ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోకపోవడంతో ప్రజాధనం అంతా దుర్వినియోగం అవుతుందన్న ఆరోపణలు బలంగా ఉన్నాయి. ప్రతి సంవత్సరంలో జూన్, జూలైలో మొక్కలు నాటే కార్యక్రమం పేరిట జిల్లా స్థాయిలోని అధికార యంత్రాంగం జిల్లా పంచాయతీ అధికారులకు, ఇరిగేషన్ అటవీ శాఖ, పంచాయతీరాజ్ శాఖతో పాటు విద్యాశాఖల మొక్కలు నాటే కార్యక్రమాలు టార్గెట్లు పెట్టుకున మొక్కలను పంపిణీ చేస్తూ ఉన్న ఆ శాఖలలోని జిల్లా ఉన్నత స్థాయి అధికారులచే శభాష్ అనిపించుకుంటున్నారు తప్ప వాటి సంరక్షణకు ఏ నాడు నాటిన మొక్కల వైపు దృష్టి సారించిన పాపాన పోవడం లేదని ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు అధికారుల పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని 421 గ్రామపంచాయతీల్లో నర్సరీలను ఏర్పాటు చేస్తూ అందుకు లక్షల రూపాయలను ప్రభుత్వం విడుదల చేయడంతో పాటు వాటి సంరక్షణకు సరఫరా పేరుతో నీటి సరఫరా నిమిత్తం లక్షల రూపాయలను ఉపాధి హామీపథకం నుంచి ఒకవైపు, అవే మొక్కల నిర్వహణ పేరిట గ్రామపంచాయతీ పర్యవేక్షణలో నీటి ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేసినట్లు అందుకు గాను, ట్రాక్టర్‌ల డీజీల్ పేరిట లక్షలాది రూపాయలను గ్రామపంచాయతీల ఖజానా నుంచి కొన్ని గ్రామపంచాయతీలు నిధులను డ్రా చేసి నిధుల దుర్వినియోగానికి పాల్పడ్డారని సాక్షాత్తు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదులు వెల్లిన సంఘటన జిల్లాలో లేకపోలేదు. ప్రభుత్వం ఇప్పటికైనా మొక్కల పంపిణీకే పరిమితం కాకుండా వాటి సంరక్షణకు ప్రత్యేక దృష్టి సారించి అందుకు బాధ్యులైన అధికారుల అలసత్వంపై ప్రత్యేక దృష్టి సారించి కొరడా జులిపించకపోతే ప్రజాధనం దుర్వినియోగం అవుతుందే తప్ప ప్రభుత్వ లక్ష్యం నెరవేరే అవకాశాలు ఇప్పట్లో దరిదాపుల్లా కనిపించడం లేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు కనికట్టు కాకిలెక్కలు చూపించకుండా ఎన్ని మొక్కలు నాటామో కాదు ... ఎన్ని బతికాయో క్షేత్రస్థాయిలో కనిపించినప్పుడే పాలకుల లక్ష్యాలకు ఆశయాలు నెరవేరినట్లు అవుతుంది.

## అత్యంత భక్తిశ్రద్ధలతో శ్రీ వెంకటేశ్వర స్వామివారి కల్యాణోత్సవం

**పల్లకి సేవతో తరించిన భక్త జనం**


**అన్నదానం చేపట్టిన అంకతి కుటుంబ సభ్యులు**

**కళ్యాణోత్సవంలో పాల్గొన్న ప్రభుత్వ విఫన బీర్ల ఐలయ్య**

**రాజాపేట నేస్తం ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కార్యక్రమం**

**శ్రీస్వామివారి నామస్మరణతో మార్మోగిన రాజాపేట**

రాజాపేట ప్రభాతవార్త: రాజాపేట మండలంలోని మహిమాన్విత అతి పురాతనమైన శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయం మఠంలో ఆదివారం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి తిరుకాల్యాన మహోత్సవ కార్యక్రమం అత్యంత భక్తిశ్రద్ధలతో, సాంప్రదాయంగా, ఘనంగా, శాస్త్ర ప్రకారం భక్తుల జయ జయ ధ్వానాల మధ్య జరిగింది. నేస్తం ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 12వ సారి ఈ కార్యాన్ని అద్భుతంగా చేపట్టారు. తీగుళ్ల రామమూర్తి శర్మ వైదిక నిర్వహణ కార్యక్రమాన్ని చేపట్టగా ఆలయ వంశపారంపర్య అర్చకులు మహంత్ సత్యనారాయణ దాస్ వైష్ణవ్, మహంతు రామేశ్వర్ దాస్ వైష్ణవ్, మహంతు గౌరవ దాస్ వైష్ణవ్, రాజాపేట ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ పూజా కార్యక్రమాలు చేపట్టారు. నేస్తం ఫ్రెండ్స్ యూత్ నిర్వహణ బాధ్యతలు చేపట్టగా ఉదయం నుండి రాత్రి వరకు కార్యక్రమాలు అద్భుతంగా సాగింది. మొదటగా ఉత్సవ విగ్రహములకు ప్రత్యేకంగా పంచామృతాభిషేకములు, అనంతరం శ్రీ స్వామివారి ఎదుర్కోలు మహోత్సవం రాజాపేటలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరం నుండి నిర్వహించారు. పాదప్రక్షాళన, యజ్ఞోపవేతం, మాంగల్య ధారణ, తలంబ్రాలు, మంగళహారతి, వడి బియ్యం ప్రధాన ఘట్టాల ప్రాశస్త్యాన్ని తీగుళ్ల రామ్మూర్తి శర్మ భక్తులకకు వివరించారు. కళ్యాణోత్సవంలో పాల్గొన్నా, విన్నా, నిర్వహించినా కలిగే భాగ్యాలను ఆయన తెలిపారు. పుష్కర కాలం పాటు కళ్యాణోత్సవ తంతును నిర్వహిస్తున్న నేస్తం ఆధ్యాత్మిక సేవా సంస్థగా అందరి అభినందనలు పొందుతుందన్నారు. అనంతరం అంకతి కుటుంబ సభ్యులు నిర్వహించిన అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు. రాత్రి పల్లకి సేవ ప్రధాన వీధుల గుండా సాగింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విఫ్ బీర్ల ఐలయ్య పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. మహిళలు మంగల హారతులతో స్వాగతం పలికారు. పొట్టిమర్రి ఇస్కాన్ భర్త బృందం పల్లకి సేవలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం విద్యుత్తు దీపాలు, పచ్చని తోరణాలు, పూలమాలలతో, ప్రత్యేక టెంట్ల ఏర్పాటుతో శోభాయమానంగా కనిపించింది. సుమారు వెయ్యి మంది భక్తులు పూజా కార్యక్రమాల్లో పాల్గొని జన్మ చరితార్థులయ్యారు. నేస్తం ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ప్రభుత్వ విఫ్ బీర్ల ఐలయ్యను ఈ సందర్భంగా సత్కరించి కృతజ్ఞతలు చెప్పారు. పాల్గొన్న భక్తులకు, దాతలకు వారు ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పారు. నేస్తం ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ చేపడుతున్న కార్యక్రమాల పట్ల పాల్గొన్న ప్రతి ఒక్కరు ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పారు. నేస్తం ఫ్రెండ్స్ యూత్ అసోసియేసన్ చేపడుతున్న కార్యక్రమాల పట్ల పాల్గొన్న ప్రతి ఒక్కరు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో రాజాపేటకు చెందిన కాసోజు శ్రవణ్ రాధ దంపతుల కూతురు చిన్నారి సంస్కృతి చేసిన భరతనాట్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సంద్భంగా ప్రభుత్వ విఫ్ బీర్ల ఐలయ్య, పాల్గొన్న భక్తులు చిన్నారి సంస్కృతిని అభినందించారు. అర్చకులు ఆశీర్వదించారు. దాతలను పలువురు, ప్రముఖులను ఈ సందర్భంగా నిర్వాహకులు సత్కరించారు.





## ప్రశాంతంగా ముగిసిన గ్రూప్-I పరీక్ష

**-కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్**



భువనగిరి ప్రభాతవార్త: జిల్లా కేంద్రంలో గ్రూప్-1 పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. ఆదివారం గ్రూప్-1 పరీక్ష సందర్భంగా భువనగిరి పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్, నవభారత్ కాలేజ్, మాంటిసోరి స్కూల్‌లలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. మొత్తం 9 పరీక్షా కేంద్రాలలో ప్రశాంతంగా జరిగిన గ్రూప్ -1 పరీక్షకు 3349 మంది అభ్యర్ధులకు గాను 2538 మంది అభ్యర్ధులు 75.78శాతం హాజరైయ్యారు. 811 మంది అభ్యర్థులు పరీక్షకు గైరు హాజరైనారు.

## నేటి నుంచి యధావిధిగా ప్రజావాణి



భువనగిరి ప్రభాతవార్త: ప్రజావాణి కార్యక్రమం యధావిధిగా ప్రతి సోమవారం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే తెలిపారు. ప్రతి సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించబడుతుందని, సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు తమ యొక్క విజ్ఞప్తులు, ఫిర్యాదులను అందించవచ్చున్నారు.

# మార్కెట్ కమిటి చైర్మన్ బిసిలకు కేటాయించాలి, బిసి జేఏసి

మిర్యాలగూడ, జూన్ 9 ప్రభాతవార్త

వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ మహిళ జనరల్ అయినందున బిసి మహిళకు చైర్మన్ పదవి కేటాయించాలని మిర్యాలగూడ బిసి జేఏసి డిమాండ్ చేసింది. ఆదివారం బిసి భవన్ వద్ద బిసి జేఏసి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బిసి జేఏసి కన్వీనర్ మారం శ్రీనివాస్, అన్నభీమోజు నాగార్జునాచారి,గోవర్ధన్, రాపోలు పరమేష్‌లు మాట్లాడుతూ నామినేటెడ్ పదవుల్లో బిసిలకు తగిన ప్రాధాన్యత కల్పించాలని డిమాండ్ చేశారు. బిసి కులగణన వెంటనే చేపట్టాలన్నారు. బిసిలు అన్ని రంగాల్లో నష్టపోతున్నారని, ఈసారి మార్కెట్ చైర్మన్ బిసిలకు ఇవ్వాలన్నారు. ప్రభుత్వాలు మారుతున్నప్పటికీబిసిలకు సముచితస్థానం దక్కడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి సర్వాల వెంకన్నయాదవ్, గుడపాటి కోటయ్యయాదవ్, కవిత, రాష్ట్ర ఉపాధ్యక్షులు కోల సైదులుముదిరాజ్, ఎన్జీవో నాయకులు గంగపుత్ర సైదులు, రాష్ట్ర నాయకులునాగవెల్లి ఉపేందర్, అశోక్, అమృతం రవీందర్, మురళీధర్, యోగేందర్, కన్నెబోయిన వెంకటేశ్వర్లుయాదవ్, పట్టాభి, జయరాజు, ఈశ్వరాచారితదితరులు పాల్గొన్నారు.



మిర్యాలగూడ వార్త

# శ్రీలక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్న సూర్యాపేట జిల్లా జడ్జి

మఠంపల్లి జూన్ 9 ప్రభాతవార్త



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి సూర్యాపేట ప్రిన్సిపల్ జిల్లా జడ్జి ఎస్.గోవర్ధన్‌రెడ్డి ఆదివారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నా రు. ఈసందర్భంగా ఆలయ పాలకవర్గం వారు వారికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. . దేవస్థాన అర్చకులు వేద మంత్రాలతో ఆశీర్వచనాలు అందజేశారు. ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లిరావు, విజయ్‌కుమార్‌లు స్వామివారి చిత్రపటాన్ని జడ్జికి బహుకరించారు. హుజూర్‌నగర్ సబ్ జడ్జి జిట్టా శ్యాంకుమార్, మఠంపల్లి ఎస్ఐ ఆంజనేయులు పాల్గొన్నారు.

# క్రీడల పట్ల అసక్తి పెంచుకోవాలి

## ఎమ్మెల్యే బిఎల్ఆర్

మిర్యాలగూడ, జూన్ 9 ప్రభాతవార్త



మిర్యాలగూడ ఫట్టణంలోని హౌసింగ్‌బోర్డు ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో జరుగుతున్న హ్యాండ్‌బాల్ శిక్షణ తరగతులుఆదివారంతో ముగిశాయి. ఈ సందర్భంగా మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) చేతులమీదుగా క్రీడాకారులకుఏకరూపదుస్తులు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్రీడలతో శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసం అలపడుతుందన్నారు. విద్యార్థి దశ నుం చదువుతో పాటు క్రీడల పట్ల అసక్తి పెంచుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి, కౌన్సిలర్ రవినాయక్, పిడి కన్నెబోయిన వెంకటేశ్వర్లుయాదవ్, వెంకటరత్నం, సుధాకర్, అశోక్, వాకర్స్ అధ్యక్షులు లక్ష్మణ్, బిసి సంఘం అధ్యక్షుడుచిలుకల మురళీయాదవ్, వెంకన్ననాయక్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు

# కెఎల్ఎన్ విద్యార్థికి ఐఐటి అడ్వాన్స్‌లో 1717 ర్యాంక్

మిర్యాలగూడ, జూన్ 9 ప్రభాతవార్త

మిర్యాలగూడ పట్టణంలోని కేఎల్ఎన్ కళాశాల విద్యార్థి ఆర్.శ్రవణ్‌కుమార్ ఐఐటి అడ్వాన్స్ ఫలితాల్లో జాతీయస్థాయిలో 1717 ర్యాంక్ సాధించినట్లు కళాశాల కరస్పాండెంట్ కిరణ్‌కుమార్, డైరెక్టర్లు నరేందర్‌రెడ్డి, పిఎల్ఎన్‌రెడ్డి, తుమ్మలపల్లి హన్మంతరెడ్డిలుతెలిపారు. ప్రణాళికాయుత బోధనలతో తమ కళాశాల విద్యార్థులు ఇంజనీరింగ్ నీట్ ఐఐటి పరీక్షల్లో జాతీయస్థాయి ర్యాంక్‌లుసాధిస్తున్నట్లు పేర్కొన్నారు. ర్యాంక్‌లు సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

# డిసెంబర్‌లో పేదలకు ఇండ్ల పంపిణీ

- గృహ నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి
- అర్హులైన పేదలకు పారదర్శకంగా సింగిల్ బెడ్‌రూం ఇండ్లు
- 10 సంవత్సరాలు అధికారంలో ఉండి ఇండ్లు ఇవ్వలేని బిఆర్ఎస్ ప్రభుత్వం

హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 9 ప్రభాతవార్త

డిసెంబర్ చివరి నాటికి ఫణిగిరి గట్టు వద్ద ఉన్న 2,160 సింగిల్ బెడ్‌రూం ఇండ్ల పునర్ని ర్మాణం పనులు పూర్తి చేసి అర్హులైన నిరుపేదలకు ఇండ్లు అందజేస్తామనిభారీ నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఆదివారం హుజూర్‌నగర్ సమీపంలో ఉన్న పేదల కొరకు నిర్మించి అసంపూర్తిగా ఉన్న ఇండ్ల పునర్నిర్మాణ పనులను ఆయన పరిశీలించి మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో గృహ నిర్మాణ మంత్రిగా పేదల కోసం 110 ఎకరాలకుపైగా దేవాదాయభూమిని కొనుగోలు చేసి 2,160 ఇండ్లను ప్రారంబించి 80 శాతం పనులు పూర్తయిన తర్వాత అధికారం కోల్పోవడం వల్ల బిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇండ్లు పూర్తి చేయడానికి అవసరమైన నిధులను మంజూరు చేయకుండా ఉంచి ఒక్క పేదవానికి ఇండ్లు ఇవ్వలేదని విమర్శించారు. 10 సంవత్సరాల కాలంలో హుజూర్‌నగర్ ప్రజలను మభ్యపెట్టిన నాటి మంత్రులు, ఎమ్మెల్యే పేదలకు ఇండ్లు ఇవ్వడం మర్చిపోయారని ఎద్దేవా చేశారు. తిరిగి తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సిఎం, డిప్యూటి సిఎం రేవంత్‌రెడ్డి, మల్లు భట్టి విక్రమార్క, గృహ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ద్వారా రూ.74 కోట్లు మంజూరు చేసి పేదలకు ఇండ్లు ఇచ్చే లక్ష్యంతో అసంపూర్తిగా ఉన్న పనులను పూర్తి చేసి లబ్దిదారులను పారదర్శకంగా ఎంపిక చేసి మొదట హుజూర్‌నగర్, ఆ తర్వాత మండలంలోని పేదలకు ఇండ్లు ఇస్తామని అన్నారు. పనుల విషయంలో ఎలాంటి రాజీ, అలసత్వం





ప్రదర్శించవద్దని అధికారులను, కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. ప్రతినెల గృహాల నిర్మాణ పనుల విషయంలో సమీక్ష నిర్వహించడం జరుగుతుందని అన్నారు. నియోజకవర్గంలో రైతుల కోసం 35 ఎత్తిపోతలు, కోదాడలో 16 ఎత్తిపోతల పథకాలు ఏర్పాటు చేశామన్నారు. గత ప్రభుత్వ హయాంలో లిఫ్ట్‌ల నిర్వహణ పట్టించుకోలేదని విమర్శించారు. ఖరీఫ్ సీజన్ నాటికి చిన్న చిన్న సమస్యలతో ఉన్న లిఫ్ట్ లను బాగుచేసి రైతులకు అందుబాటులో తెస్తామన్నారు. లిఫ్ట్‌ల నిర్వహణ కోసం ఒక ఆపరేటర్, ఎలక్ట్రిషియన్, ఫిట్టర్ పోస్టులు ఔట్‌సోర్సింగ్ ప్రతిపాదికన నిర్మించి వాటి నిర్వహణ సమర్థవంతంగా పని చేసేలా చూస్తామన్నారు. అధికారులు ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా పనులను జరిగేలా చూడాలని జవాబుదారీతోపని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గూడెపు శ్రీనివాస్, పార్టీ పట్టణ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున్, వైస్ చైర్మన్ కోతి సంపత్‌రెడ్డి, మాజీ జడ్పీటిసి గల్లా వెంకటేశ్వర్లు, సాముల శివారెడ్డి, యరగాని నాగన్నగౌడ్, అరుణ్‌కుమార్‌దేశ్‌ముఖ్, గెల్లి రవి, జక్కుల మల్లయ్య, ముశం సత్యనారాయణ, అజీజ్‌పాషా,సుంకరి శివరాంయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపిక

మిర్యాలగూడ, జూన్ 9 ప్రభాతవార్త



అండర్-19 సీనియర్ బ్యాడ్మింటన్‌లో రాష్ట్రస్థాయి పోటీలకు నల్లగొండ,సూర్యాపేట జిల్లాలకు చెందిన క్రీడాకారులను ఎంపిక చేసినట్లు నల్లగొండ జిల్లా అసోసియేషన్ కార్యదర్శి రంగారావు తెలిపారు. పట్టణంలోని హౌసింగ్‌బోర్డులో ఉన్న క్లియేస్పోర్ట్స్ అధ్వర్యంలోఆదివారం నిర్వహించిన బ్యాడ్మింటన్ పోటీలలో క్రీడాకారులను ఎంపిక చేశారు. ఈ పోటీల్లో ప్రతిభ చూపిన క్రీడాకారులను రాష్ట్రస్థాయికిఎంపిక చేశారు. నల్లగొండ, సూర్యాపేట జిల్లాలకు చెందిన ప్రణీత్, దీమాంత్, కార్తికేయ, భగత్, జయశ్రీ, రాధశ్రీ, పూజిత, వివేక్, అన్విత్‌రెడ్డి,అశ్విత్‌రెడ్డి, తేజస్విని, చందన, హారిక, వెంక టసాయి, నరేష్, శశాంక్‌రెడ్డి, నిశాంత్‌లను ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలోకోచ్ రామకృష్ణ, ఉపాధ్యక్షుడు ప్రశాంత్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే మందుల సామేల్‌పై అసత్య ఆరోపణలు చేస్తే ఖబర్దార్,తరిమి కొడతాం

**నియోజకవర్గంలోఎమ్మెల్యే సామేల్ ఆధణను ఓర్వలేకే దుష్ప్రచారాలు**

**మండల యూత్ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పసుల అశోక్ యాదవ్**

*నూతనకల్,9జూన్,ప్రభాతవార్త:*

తుంగతుర్తి నియోజకవర్గంలో శాసన సభ్యులు మందుల సామేల్ ఆధరణ రోజురోజుకే పెరుగుతుండటంతో ఓర్వలేకే మందుల సామేల్‌పై అనేక దుష్ప్రచారాలు జరుగుతున్నాయని మండల యూత్ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పసుల అశోక్ యాదవ్ అన్నారు.ఆదివారం ఎర్రపహాడ్ గ్రామంలో విలేకరులతో మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజల మన్ననలను పొంది అత్యధిక భారీ మెజార్టీతో గెలవడంతోపాటు ఇటీవల జరిగిన పార్లమెంట్ నియోజకవర్గం ఎన్నికల్లో కూడా తుంగతుర్తి నియోజకవర్గంలో అత్యధిక మెజార్టీ ఓట్లను సాధించడంతో వారి ఆధరణను ఓర్వలేకే అనేక దుష్ప్రచారాలు చేస్తున్నారని అన్నారు.జాజిరెడ్డిగూడెం,వంగమర్తి నుండి ఇసుక రవాణా చేస్తున్నారనేది అవాస్తవమని,అక్కడినుండి ఇసుకను ప్రభుత్వ అనుమతితోనే యాదాద్రి థర్మల్ ప్లాంట్,ఖమ్మం మున్నేరు వాగు సేఫ్టీ వాల్ నిర్మాణానికి కావలసిన ఇసుకను ఇక్కడి నుండి తీసుకెళుతుండటం వాస్తవమని,అది తెలియని కొందరు వ్యక్తులు ఎమ్మెల్యేపై వారి ఇష్టం వచ్చిన రీతిలో దుష్ప్రచారాలు చేయడం సరికాదన్నారు. ఇటు నియోజకవర్గంలో,అటు రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీ అధిష్టానంలో మంచి పేరు ప్రఖ్యాతలు కలిగిన ఎమ్మెల్యేపై ఇలాంటి అసత్య ఆరోపణలు చేయడం తగదని ,ఇకనైనా నిజానిజాలు తెలుసుకుని మాట్లాడాలని, లేనట్లయితే వారి అబిమానులుగా మేము ఊరుకోబోమని ఇకనైనా ఎమెమ్మెల్యేపై చేస్తున్న దుష్ప్రచారాలు, అసత్య ఆరోపణలు మానుకోకపోతే ఖబర్దార్ తరిమికొడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు ఇరుగు కిరణ్,బంటు క్రాంతి, బోల్క సైదులు,చిర్ర శ్రీనాథ్‌గౌడ్,అనంతుల మహేష్ గౌడ్,మూడ్ మోహన్‌నాయక్,బంటు బద్రి,కొరివి గంగయ్య, మహేష్,తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలకు 50వేల విలువగల సామాగ్రి పంపిణీ**

**-పాఠశాలలో చదివి ఎదిగి పాఠశాలలకు సహకరం అందించడం మా అదృష్టం**

*తుంగతుర్తి, జూన్ 9 ప్రభాతవార్త:*



జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలలో 1983-1984 పదవ తరగతి చదువుకున్న విద్యార్థులు కష్టపడి చదివి మంచి మార్కులు సాధించి జీవితంలో ఎదిగి తిరిగి పాఠశాలకు తమ వంతు సహకారంగా రూ.50వేల విలువ గల కంప్యూటర్, డ్రమ్స్‌ను పాఠశాలకు పంపిణీ చేసి ఒకరినొకరు మాట్లాడుకుంటూ తమ జీవితంలో జరిగినటు వంటి అనుభవాలను తెలుపుకుంటూ ఆనాడు పాఠశాలలో విద్యాభ్యాసం నేర్పిన ఉపాధ్యాయులను శాలువా మెమోంటోలతో ఘనంగా సన్మానించి ఆటపాటలతో విద్యార్థులు మునిగిపోయారు. ఈ కార్యక్రమంలో పూర్వపు విద్యార్థులైన సంకినేని గోపాలరావు, మద్దికుంట్ల ఎల్లయ్య, రచ్చ చంద్రమౌళి, రుద్ర వెంకన్న, పొద్దున ఉపలయ్య, పోలేపాక వీరమల్లు, చిన్నపాటి మిత్రులు, గురువులు తదితరులు పాల్గొన్నారు.

# చర్చి నిర్మాణానికి ఆర్థిక సహాయం అందజేసిన మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్

*తుంగతుర్తి, జూన్ 9 ప్రభాతవార్త:*



తుంగతుర్తి మండల పరిధిలోని సంగెం గ్రామంలో నిర్మించ తలపెట్టిన పునీత జోజప్ప దేవాలయ నిర్మాణానికి గతంలో హామీ ఇచ్చిన మాట ప్రకారం తన వంతుగా తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ రూ.50వేలను చర్చి నిర్మాణ కమిటీ సభ్యులకు పంపించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ చర్చి నిర్మాణానికి అవసరమైన ఆర్థిక సహాయం అందజేసిన మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఏళమల్ల సుశీల్ సామేల్, ఎంపీటీసీ కలకోట్ల ఏలేజర్, మల్యాల రాములు, జటంగి రవి, రామచంద్రు, మాణిక్యం, వెంకన్న, మల్లయ్య, వెంకన్న, సుధాకర్, సామేల్, దుబ్బాక విజయ్,మారియ బాలరాజు, సుధీర్, నగేష్, శ్రీను, వెంకటరత్నం, సందీప్, నాగయ్య, సందీప్, జ్యోతిబస్సు, నరేష్, రామచంద్రు, బాబు, సోమయ్య, రవి, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# అక్షర యోధుడు రామోజిరావుకు ఘన నివాళి

*పెన్‌పహాడ్,9జూన్,ప్రభాతవార్త:*



ఈనాడు సంస్థల అధినేత చెరుకూరి రామోజిరావు అకాల మరణం పట్ల ఆదివారం మండల కేంద్రంలోని ప్రజలు,వివిధ పత్రికల విలేకరులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రామోజిరావు మృతి పత్రికారంగానికి తీరని లోటని అన్నారు.బహుముఖ ప్రజ్ఞాశాలిగా రామోజిరావు గుర్తింపు పొందారన్నారు.ఆయన ఏర్పాటు చేసిన అనేక సంస్థల్లో ఎంతోమందికి ఉపాధి కల్పించారని కొనియాడారు. ఆయన చేసిన సేవలు ఎన్నటికీ మరువలేనివని ,అందుకే జర్నలిజం దిక్సూచి రామోజిరావు అని తెలిపారు.పత్రికా రంగాల్లో రామోజీరావు ఒక లెజండ్‌గా నిలిచిపోయారని గుర్తు చేశారు.అనంతం రామోజీరావు ఆత్మశాంతికోసం రెండు నిముషాలు మౌనం పాటించారు.సంతాపం తెలిపినవారిలో విలేకరులు ఎస్‌కె సయ్యద్,నీలకంఠం జయరామకృష్ణ,జి.విద్యాసాగర్, గ్రామ పెద్దలు,రిటైర్డ్ టీచర్ రంగినేని లక్ష్మికాంతారావు,మామిడి దయాకర్,కేసగాని సైదులు, దయాకర్,మామిడి సైదులు,బసనగార భిక్షం తదితరులు ఉన్నారు.

# ఆర్థిక సహాయం అందజేత

*నూతనకల్,9జూన్,ప్రభాతవార్త:*

మండల కేంద్రానికి చెందిన మొగుళ్ల లింగయ్య హోంగార్డు హైద్రాబాద్‌లో విధులు నిర్వహిస్తూ యాక్సిడెంట్‌లో ఇటీవల మృతి చెందగా,వారి కుటుంబానికి గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉద్యోగులందరూ కలిసి 51 వేల రూపాయలను ఆర్థిక సహాయంగా ఆదివారం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఫారిద్,నవీల శ్రీను, గుండాల సతీష్,లక్ష్మణ్,మధు,దయాకర్,కిషన్,మొగుళ్ల ఉప్పలయ్య,అంజి,తదితరులు పాల్గొన్నారు.



## సూర్యాపేట వార్త

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

*మోతె,9జూన్,ప్రభాతవార్త:*



మండల పరిధిలోని సిరికొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1995 నుండి 2001 వరకు చదువుకున్న పూర్వ విద్యార్థులు తాము చదువుకున్న జడ్పీహెచ్‌ఎస్ సిరికొండ పాఠశాలలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం నిర్వహించారు.గురువులతోపాటు చిన్ననాటి తీపి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ ఆత్మీయంగా పలకరించుకున్నారు.అనంతరం తమకు విద్యనేర్పిన నాటి గురువులను శాలువాలు,పూలమాలతో సన్మానించారు. తాము చదువుకున్న పాఠశాలలో చేసిన అల్లరి,జ్ఞాపకాలను ఒకరితో ఒకరు పంచుకుంటూ ఆనందంగా గడిపారు.ఈ కార్యక్రమంలో గురువులు రంగయ్య,నర్సి రెడ్డి,పుల్లయ్య,కాసర్ల నర్సి రెడ్డి, రత్నాచారి ,వాసు దేవ రావు,వాజిత్,విశ్వశాంతి, పూర్వ విద్యార్థులు స్టాలిన్,ఏకస్వామి, రమేష్,ఉపేందర్,రమణ, స్వప్న,ఉవ పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

*పెన్‌పహాడ్,9జూన్,ప్రభాతవార్త:*



మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2009-10 విద్యాసంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసుకుని ఉన్నత చదువులు చదువుకొని తిరిగి 14 సంవత్సరాల తరువాత మండల కేంద్రంలోని సత్యగార్డెన్ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం కలుసుకున్న పూర్వ విద్యార్థులు, మిత్రులు ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు.చిన్ననాటి జ్ఞాపకాలను స్మరించకుకుంటూ ఆనందోత్సాహాలతో వారి ప్రేమానురాగాలు,చిన్నప్పటి జ్ఞాపకాలను,చేసిన అల్లరిని గుర్తు చేసుకుంటూ ఆడిన ఆటలు మధుర క్షణాలను స్మరించుకున్నారు.ఇప్పుడు వారు నిర్వహిస్తున్న వృత్తులు,ఉద్యోగాలను పరిచయం చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు వగ్గు ఏడుకొండలు,వగ్గు ప్రదీప్,వగ్గు లక్ష్మణ్,మామిడి శ్రవణ్,తండ శివ,కె.గోపి,వగ్గు రమేష్,వగ్గు సురేష్,సురుగు ప్రవీణ్,కొండేటి సతీష్,గాంధీ,డి.వినోద్,ఎల్.విజయ్,డి.హుస్సేన్, ఎస్‌కె నజీర్,అనూష,జహనాభి,సౌజన్య, దుర్గ,ఏ.సంధ్య,పాల్గొన్నారు.

# త్వరలోనే రాజాపేటకు జ్యోతిరావు పూలే పాఠశాల తరలింపు

**రాజాపేట ప్రభాతవార్త:**

రాజాపేట మండల కేంద్రానికి త్వరలోనే జ్యోతిరావు పూలే పాఠశాలను తరలించనున్నట్లు ప్రభుత్వ విఫ్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య తెలిపారు. ఆదివారం రాజాపేటలోని వినియోగంలో లేని ఎస్సి బాలికల హాస్టల్‌ను ఆయన పరిశీలించారు. గత కొన్ని సంవత్సరాలుగా హాస్టల్‌ను ఆయన పరిశీలించారు. గత కొన్ని సంవత్సరాలుగా హాస్టల్ భవనం వినియోగంలో లేకపోవడంతో తాత్కాలిక మరమ్మతులు చేసి రాజాపేటకు మంజూరి ఆయన ఆలేరులో కొనసాగుతున్న జ్యోతిరావు పూలే పాఠశాలను తరలించనున్నట్లు చెప్పారు. అందుకోసం సంబంధిత అధికారితో వెంటనే ఫోన్‌లో మాట్లాడి మరమ్మత్తుల నిమిత్తం అవసరమయ్యే వివరాలకు సంబంధించిన ప్రతిపాదనలు మూడు రోజుల్లో సిద్ధం చేయాలని ఆదేశించారు. ప్రత్యేక శ్రద్ధ వహించి నిధులు మంజూరు చేసి మరమ్మత్తులు చేపట్టి రాజాపేటకు జ్యోతిరావు పూలే



పాఠశాలను తరలించనున్నట్లు బీర్ల ఐలయ్య తెలిపారు. దీంతో అక్కడున్న ప్రజలందరూ నాయకులు, అన్ని పార్టీల వారు బీర్ల ఐలయ్యకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పారు.

# మానస విద్యమందిర్ 2009-10 విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**మోటకొండూర్ ప్రభాతవార్త:**

మోటకొండూర్ మండల పరిధిలోని ముత్తిరెడ్డిగూడెంలో గ్రామంలో గల మానసవిద్యామందిర్ పాఠశాలలోని పూర్వపు విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. 15 సంవత్సరాల క్రితం విడిపోయిన స్నేహితులు అందరు కలిసి సంతోషంగా పాఠశాల ఆవరణ అంతా కలియ తిరుగుతూ చిన్న నాటి స్మృతులను గుర్తుకు చేసుకుని ఆనాడు తమకు ఓనమాలు నేర్పిన గురువులను సన్మానించి తమ గౌరవాన్ని చాటుకున్నారు. వివిధ హోదాల్లో స్థిరపడిన వారు తమ బాల్యాన్ని గుర్తు చేసుకొని మాట్లాడారు. తదనంతరం పాఠశాల మాజీ కరస్పాండెంట్ సామ భూపాల్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యాభ్యాసం పూర్తి అయిన తరువాత ఎక్కడెక్కడో స్థిరపడిన విద్యార్థులంతా ఒక వేదికపైకి వచ్చి కలుసుకోవడం అభినందనీయం అన్నారు. అమ్మానాన్న తొలి గురువులైతే తర్వాత స్థానం ఓనమాలు నేర్పిన గురువులదే అన్నారు.



ఈ కార్యక్రమంలో ఆనాటి గురువుల నిమ్మ శేఖర్ రెడ్డి, సామ నిర్మల, నిమ్మ లత, మదార్, వెంకటేష్, శ్రీకాంత్, సంతోష్, పూర్వ విద్యార్థులు మణికాంత్ రెడ్డి, వెంకటేష్, దేవేందర్, మమత, అనూష, ఉపేందర్, సురేష్, మాధవి, శ్రీకాంత్, కీర్తి, మహేందర్, శృతి, శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యేని కోరిన గ్రామ శాఖ అధ్యక్షుడు

**తుర్కపల్లి ప్రభాతవార్త:**



తుర్కపల్లి మండలం గంధమల్ల గ్రామంలోని గల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు జింకల ఎల్లేష్ యాదవ్ ఆదివారం ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విఫ్ బీర్ల ఐలయ్యను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గంధమల్ల గ్రామానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం లేదని ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు. ప్రభుత్వం మహాలక్ష్మి పథకాన్ని ప్రారంభించడం హర్షనీయమని, అట్టి పథకానికి మహిళలు సద్వినియోగం చేసుకోవడానికి బస్సులు రావడం లేదని తెలిపారు. గ్రామంలో ఉన్న పలు సమస్యలను ప్రత్యేక దృష్టి పెట్టి సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కలకుంట్ల బిక్షపతి పాల్గొన్నారు.

# కనకయ్యను పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

**రాజాపేట ప్రభాతవార్త:**

టీఆర్ 9 ఛానల్ న్యూస్ రిపోర్టర్ తిప్పారం కనకయ్య తల్లి మరణించగా ఆదివారం రాజాపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మహేందర్ గౌడ్, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు రాంజీ నాయక్, నాయకులు నమిల కేదార్ గౌడ్, పాండవుల బసవరాజ్ తదితరులు పరామర్శించారు.



# చిన్నారిని ఆశీర్వదించిన ప్రభుత్వ విఫ్

**ఆలేరు,ప్రభాతవార్త:**

ఆలేరు మున్సిపల్ పరిధిలో 6వ వార్డు బహదూర్ పేటకు చెందిన పల్లె పర్శి కుమార్తె సాత్విక మొదటి జన్మదినం ఆదివారం స్థానిక వైఎస్ఎన్ గార్డెన్‌లో వేడుకలు ముఖ్యఅతిథిగా ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విఫ్ బీర్ల ఐలయ్య హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. వారి వెంట పట్టణ అధ్యక్షులు ఎంఏ ఏజాజ్, వార్డు కౌన్సిలర్ చింతపన్ని సునీత శ్రీనివాస్ రెడ్డి, బహదూర్ పేట వార్డు అధ్యక్షులు వట్టిపల్లి శ్రీనివాస్, యూత్ అధ్యక్షులు పర్శి నరేశ్, కుళ్ళ సిద్ధులు, నర్సింహులు, ముదిగొండ శ్రీకాంత్, అంగడి ఆంజనేయులు, కర్రె అజయ్, మల్లెల శ్రీకాంత్, వినయ్, వట్టిపల్లి సిద్దిరాజు తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణగిరి దేవాలయానికి పోటెత్తిన భక్త జనం

**భువనగిరి రూరల్,ప్రభాతవార్త:**



మండల పరిధిలోని స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి ఆదివారం భక్తులు పోటెత్తారు. తెల్లవారు జాము నుంచే ఆలయానికి చేరుకున్న భక్తులు క్యూ లైన్‌లో నిలబడి స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తుల సౌకర్యార్థం అటు ఉప్పల్ నుండి, ఇటు గుట్ట నుండి బస్సులు నడపడంతో రద్దీ మరింత పెరిగినట్లు సమాచారం. ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేసినప్పటికీ విపరీతమైన ట్రాఫిక్‌తో తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు భక్తులు తెలిపారు.

## యాదాద్రి భువనగిరి వార్త

# సిద్దేశ్వర సంగం అభివృద్ధి కృషి

**ఆలేరు ప్రభాతవార్త:**



సిద్దేశ్వర టాటా ఏసీ యూనియన్ అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానాని యూనియన్ అధ్యక్షులు ఎగ్గిడి ఉప్పలయ్య అన్నారు. ఆదివారం పట్టణ కేంద్రం స్థానిక రైల్వే గేటు స్వామి వివేకానంద స్వామి ఆవరణం ముందు నూతన సిద్దేశ్వర టాటా ఏసీ యూనియన్ కార్యాలయాన్ని ప్రారంభోత్సవం చేసి ఈ సందర్భంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు జూకంటి సిద్ధులు, కృష్ణ, సమ్మయ్య, రమేష్, ప్రకాష్, శేఖర్, నరేష్, నర్సింలు, బాలరాజ్, బాలకృష్ణ, రాజేష్, శీను, రాఘవరెడ్డి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# దేశానికి మోదీయే శ్రీరామరక్ష

**ఆలేరు ప్రభాతవార్త:**



భారతదేశాన్ని సమర్థవంతంగా పరిపాలించి కాపాడగలిగిన ఏకైక నాయకుడు దేశానికి మోదీ శ్రీరామరక్ష అని బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు కంతుల శంకర్ అన్నారు. ఆదివారం స్థానిక భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఈ సందర్భంగా ఆయన మా ట్లాడ ుతూ .. ఇండియా కూట మి రాహుల్ గాంధీ నాయకత్వంలో అది .కా రాణ్ని పొందేందుకు ఎన్ని కుట్రలు చేసిన దేవ ప్రజలు పట్టించుకోలేదని తెలిపారు. మూడవ సారి ప్రధానమంత్రి పదవిని మోదీ చేపడుతుండడం పట్ల దేశంతో పాటు ప్రపంచమంతా హర్షాలు వ్యక్తమవుతున్నాయని తెలిపారు. రాబోయే ఐదేళ్లలో మోదీ సారథ్యంలో భారతదేశం అగ్ర దేశం రూపొందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డిని ఢిల్లీలో ఘనంగా సన్మానించిన బివి శ్రీనివాస్

**భువనగిరి రూరల్,ప్రభాతవార్త:**

భువనగిరి పార్లమెంట్ సభ్యుడిగా భారీ మెజారిటీతో విజయం సాధించిన చామల కిరణ్ కుమార్ రెడ్డిని ఆదివారం ఢిల్లీలోని యూత్ కాంగ్రెస్ జాతీయ కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. గతంలో 2007 నుండి 2009 వరకు అఖిలభారత యువజన కాంగ్రెస్ జాతీయ కార్యదర్శిగా, ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన చామల కిరణ్ కుమార్ రెడ్డి 18వ లోక్ సభకి భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం నుండి భారీ మెజారిటీతో ఎంపీగా గెలుపొందిన శుభ సందర్భంగా ఢిల్లీలోని అఖిలభారత యువజన కాంగ్రెస్ జాతీయ కార్యాలయంలో జాతీయ అధ్యక్షులు బివి శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆఫీస్ బేరర్లు అందరూ ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డికి అభినందనలు తెలిపారు.



# శాంతినగర్‌లో ఇంటింటికి బడి బాట

నేరేడుచర్ల జూన్ 9 ప్రభాతవార్త

ప్రొఫెసర్ జయశంకర్ బడి బాట కార్యక్రమంలో భాగంగా ఆదివారం నేరేడుచర్ల మున్సిపాల్టీ పరిదిలోని శాంతినగర్‌లో ఇంటింటికి బడి బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థుల తల్లిదండ్రులను కలిసి ప్రభుత్వ పాఠశాలల యందు లభించే మెరుగైన వసతులు, సదుపాయాలు, విద్యార్థులకు ఉచితంగా అందిస్తున్న సారూప్య దుస్తులు, పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, పోషకాలతో కూడిన మధ్యాహ్న భోజనం, ఉదయం రాగి జావ తదితర సౌకర్యాల గురించి వివరిస్తూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బట్టు మధు, శాంతినగర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయిని కందిబండ అనసూయ,




ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు సైదులు, వెంకటేశ్వరరావు, ప్రభాకర్‌రెడ్డి, నర్సింహారావు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# సన్న రకం వరి పంటల వల్ల రైతులకు లాభదాయకం

మేళ్లచెరువు జూన్ 9 ప్రభాతవార్త

మండలంలోని కందిబండ గ్రామంలో ఆదివారం జరిగిన రైతుల సమావేశంలో మండల వ్యవసాయాధికారి పెద్ది శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ రైతులంతా సన్న రకం వరి పంటలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి అధిక లాభం పొందాలన్నారు. సన్న రకం వరి మార్కెట్‌లో అధిక ధర లభిస్తుందని, ప్రభుత్వం నుండి బోనస్ లభిస్తుంద న్నారు. నాణ్యమైన విత్తనాలను లైసెన్స్ గల దుకాణాలలో ఖరీదు చేసి వెంటనే ఖరీదు బిల్లులు తీసుకోవాలని, అట్టి బిల్లులను పంట ఇంటికి వచ్చేంత వరకు దాచి పెట్టి ఉంచాలన్నారు. భూమిలో జీలుగు విత్తనాలు చల్లి కోత సమయంలో కలియదున్నాలని, పచ్చిరొట్ట ఎరువులు, పశువుల ఎరువులు, గొర్రెల, మేకల పెంట, ఎరువులు, చెరువు మట్టి భూములకు ఉపయోగించడం వల్ల భూముల్లో భూసారం బలం పెరిగి తక్కువ పెట్టుబడితో అదిక దిగుబడి పొందవచ్చున్నారు. వ్యవసాయాభివృద్ధి కోసం రైతులు ఎల్లప్పుడు వ్యవసాయశాఖ సలహాలు, సూచనలు పాటించాలని, మండలంలోని అన్ని గ్రామాల రైతులకు ప్రతి నిత్యం అందుబాటులో ఉంటామని తెలిపారు. ఈ సమావేశంలో ప్రజా ప్రతినిదులు, రైతు సంఘాల నాయకులు, వ్యవసాయ శాఖ సిబ్బంది, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా రాష్ట్రోపాధ్యాయ సంఘ ఆవిర్బావ దినోత్సవ వేడుకలు

హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 9 ప్రభాతవార్త

రాష్ట్రోపాధ్యాయ సంఘం (ఎస్టీయు) ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా హుజూర్‌నగర్ ఎస్‌టియు ప్రాంతీయ కార్యాలయ ఆవరణలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ పతాకాన్ని హుజూర్‌నగర్ మండలశాఖ అధ్యక్షులు అత్తి వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం నిర్వహించనున్న ఉపాధ్యాయుల ప్రమోషన్, బదిలీల షెడ్యూల్‌కు ఎటువంటి ఆటంకం కలగకుండా ప్రభుత్వం నిర్వహించాలని కోరారు. బడి బాటలో విద్యార్థుల నమోదు పెంచుటకు, మెరుగైన విద్యను విద్యార్థులకు అందించుటకు ఎస్‌టియు ఉపాధ్యాయ కార్యకర్తలు ఎప్పుడు ముందుంటారని తెలిపారు. నమస్తే ఉపాధ్యాయ పత్రికా సంపాదకీయ సభ్యులు రామిశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ నిజాం ప్రభుత్వ కాలంలో రిజిష్టర్ కాబడి జాయింట్ స్టాఫ్ కౌన్సిల్‌లో శాశ్వత సభ్యత్వం ఉన్న ఉపాధ్యాయ సంఘం, నిరంతరం విద్యా లక్ష్యసాధన, ఉపాధ్యాయ సంక్షేమం కోసం కృషి చేస్తూ చరిత్రలో 77 వసంతాలు పూర్తి చేసుకొని 78వ వసంతంలోకి అడుగు పెడుతున్న సంఘం రాష్ట్రోపాధ్యాయ సంఘం అని కొనియాడారు. ఎస్టీయు రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు ముక్కా మధుసూదన్‌రావు బాధ్యతతో పని చేసి, ఉపాధ్యాయ



హక్కులకై ఉద్యమించే సంఘం ఎస్.టి.యు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళ కన్వీనర్ ఎం.వెంకట రమణ, మఠంపల్లి మండల శాఖ ప్రదాన కార్యదర్శి తేరాల వెంకటేశ్వర్లు, హుజూర్‌నగర్ ప్రధాన కార్యదర్శి కోటగిరి శివయ్య, ఉపాధ్యాయ సంఘం నాయకులు కీత శ్రీనివాసరావు, బి.గోవింద నాయక్, వాసిరెడ్డి అన్నపూర్ణ, కర్నె వెంకటేశ్వరరావు, బుడిగె గోవిందయ్య, పరిమి శ్రీనివాస్‌కుమార్, ఆర్.మంజునాథ్, చింతల శ్రీనివాస్, కుప్పాల రామ్మూర్తి, చేపూరి నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

# మేళ్లచెరువు షాదీఖానాకు రూ. 1 కోటి 50 లక్షలు

## మేళ్లచెరువు షాదీఖానాకు రూ. 1 కోటి 50 లక్షలు నిధులు మంజూరు
## రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

మేళ్లచెరువు జూన్ 9 ప్రభాతవార్త



మండల కేంద్రమైన మేళ్లచెరువులో ఆదివారం రాష్ట్ర భారీ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి షాదీఖానా స్థలాన్ని పరిశీలించారు. తుదుపరి మసీదు ఆవరణలో జరిగిన సమావేశంలో మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ మేళ్లచెరువులో షాదీఖానా గొప్పగా అన్ని సౌకర్యాలతో నిర్మించేందుకు రూ. 1 కోటి 50 లక్షల నిధులను మంజూరు చేశామని హర్షద్వానాల మద్య తెలిపారు. సకల



సౌకర్యాలతో అన్ని హంగులతో నిర్మాణం పూర్తి చేయాలని, నిధులు తక్కువైతే మరల సహకరిస్తానని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో, దేశంలో కాంగ్రెస్ పార్టీ బలం రోజు రోజుకు పెరుగుతుందన్నారు. మోడీ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను భారతదేశ ప్రజలంతా గమనించారని, పార్లమెంట్ స్థానాల్లో బిజెపి బలం చాలా వరకు తగ్గిందని, రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ గొప్ప స్తాయిలో ఉంటుందని అన్నారు. మేళ్లచెరువు మండల అభివృద్ధికి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమాల్లో ఎంపిపి కొట్టె పద్మ సైదేశ్వరరావు, జడ్పీటిసి చాగంరెడ్డి పద్మ గోవిందరెడ్డి, సయ్యద్ మునావర్, కాకునూరు భాస్కర్‌రెడ్డి, శెట్టి రామచందర్‌రావు, శాగంరెడ్డి శంభిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, రామ కృష్ణారెడ్డి,తోపాటు పెద్ద సంఖ్యలో నాయకులు, స్థానిక ప్రజలు, ముస్లిం కుటుంబాల సభ్యులు పాల్గొన్నారు.

# హుజూర్ నగర్ వార్త

# ఘనంగా సహస్ర నామ అర్చనలు, పారాయణములు

మేళ్లచెరువు జూన్ 9 ప్రభాతవార్త

స్థానిక శ్రీ గోదా భూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయం లో, శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో ఆదివారం సందర్భంగా సూర్యదేవునికి సహస్ర నామ అర్చనలు, పారాయణము లు, సూర్య నమస్కారములు, అభిషేకములు, హారతులు, గుడి సేవలు, విశేష అర్చనలు, పూజలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో నరగిరినాథుని రంగ భట్టరాచార్యులు, నల్లాన్ చక్రవర్తుల వెంకట ప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, కొంకపాక శివవిష్ణువర్దనశర్మ, శివ ధనుంజయశర్మ, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# రామోజీరావు మృతి బాధాకరం, తీరని లోటు

మేళ్లచెరువు జూన్ 9 ప్రభాతవార్త

మండల కేంద్రమైన మేళ్లచెరువులో ఆదివారం జరిగిన పద్మ విభూషణ్ చెరుకూరి రామోజీరావు సంతాప సభలో ఎంపిపి కొట్టె పద్మ సైదేశ్వరరావు మాట్లాడుతూ పత్రికారంగంలో, అత్యధిక సర్క్యులేషన్‌తో పత్రికను, లెక్కలేనన్ని మాస, వార పత్రికలు, సాహిత్య, సినీ, రైతు, మ్యాగజైన్‌లను, టివి రంగంలో అన్ని భారతీయ భాషల్లో ఛానళ్లను, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలను గొప్పగా అబివృద్ధి చేసి, ప్రపంచంలో అతి పెద్ద ఫిల్మ్ స్టూడియోను ఏర్పాటు చేసి, సినీ రంగాన్ని, చిట్ ఫండ్స్, వివిధ వ్యాపార, వాణిజ్య, వ్యవసాయ రంగాలను భారీ స్థాయిలో అభివృద్ధి చేసి లక్షలాది మందికి పనులు, జీవన భృతి కల్పించిన రామోజీ మరణం చాలా బాధాకరమని, ఆయన లేని లోటు తీర్చలేమని ఆవేదన వ్యక్తం చేశారు. రామోజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని శ్రద్ధాంజలి ఘటిస్తూ నివాళులర్పించారు. రామోజీ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మండలంలోని అన్ని సిమెంట్ పరిశ్రమల్లో, అన్ని గ్రామాల్లో రామోజీ రావుకు ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమాల్లో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా విలేకరులు, ప్రజా ప్రతినిదులు, అన్ని పార్టీల నాయకులు, పరిశ్రమల యాజమాన్యాలు, అధికారులు అధిక సంఖ్యలో పాల్గొని నివాళులర్పించారు.

# శ్రీ సీతారామ చంద్రమౌళీశ్వర దేవాలయంలో ఘనంగా 19వ వార్షికోత్సల వేడుకలు

కొండమల్లేపల్లి, జూన్ 9 ప్రభాతవార్త:



కొండమల్లేపల్లి పట్టణ కేంద్రంలోని శ్రీ సీతారామ చంద్రమౌళీశ్వర దేవాలయంలో ఆదివారం నాడు 19వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూజలు హోమం నిర్వహించడం జరిగింది. పూజారులు శివయ్య, శివప్రసాద్‌ల చేతుల మీదుగా ఆలయ చైర్మన్ నాయిని మాదవరెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. హోమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఉట్కూరి వేమన్ రెడ్డి, దంపతులు రంగారెడ్డి, దంపతులు వూరే నరేష్, దంపతులు రాచమల్ల నర్సింహ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మైలా బుచ్చిరెడ్డి, నాయిని ప్రభాకర్ రెడ్డి, ఆకుతోట లక్ష్మీనారాయణ, చందా ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేపై అసత్య ఆరోపణలు తగదు

## -కాంగ్రెస్  పార్టీ మండల ఉపాధ్యాక్షులు చింతకుంట్ల వెంకన్న

*తుంగతుర్తి, జూన్ 9 ప్రభాతవార్త:*



తుంగతుర్తి నియోజకవర్గంలో ప్రజా పాలన కొనసాగిస్తున్న ఎమ్మెల్యే మందుల సామేల్‌కు వస్తున్న ఆదరణను చూసి ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ నాయకులు అసత్య ఆరోపణలు చేయడం తగదని కాంగ్రెస్ పార్టీ తుంగతుర్తి మండల ఉపాధ్యాక్షులు చింతకుంట్ల వెంకన్న అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేసిన బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి 10 సంవత్సరాల వ్యవధిలో చేసిన అవినీతి ఇసుక దందాలను ఎడగడుతూ ప్రజల ఆశీస్సులతో భారీ మెజార్టీతో గెలవడమే కాకుండా ఇటీవల జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి తన కంటే ఎక్కువ మెజార్టీ తీసుకవచ్చి అదిష్టానం ఆశీస్సులు పొందుతున్న రైతుల పక్షపాతి మందుల సామేల్‌కు వచ్చే ఆదరణను చూసి ఓర్వలేక దుష ్రప్రచారాలు చేయడం దుర్మార్గమని అన్నారు. ఇప్పటికైనా పసలేని అబద్దాల ఆరోపణలు మానుకుని ప్రజలకు నిజాలు చేప్తే బాగుంటుందని అప్పుడే ప్రజల మిమ్మల్ని, మీ పార్టీని విశ్వసిస్తారని, లేని యెడల ప్రజలు తగిన బుద్ది చెబుతారని అన్నారు. ఈ సమావేశంలో  ఎస్సీ సెల్ మండలాధ్యక్షులు తప్పట్ల శంకర్, జిలా్ల నాయకులు దాసరి శ్రీను, బొంకురి నాగయ్య, వేణు, అరుణ్, వెంకన్న

# గార్లపాటి కృష్ణారెడ్డి అధ్యక్షతన విలేకర్ల సర్వసభ్య సమావేశం

*కొండమల్లేపల్లి, జూన్ 9 ప్రభాతవార్త:*



కొండమల్లేపల్లి మండల్చ కేంద్రంలోని మార్కెట్ యార్డులో ఆదివారం టీయుడబ్ల్యూజే ఐజేయు జిల్లా అధ్యక్షుడు గార్లపాటి కృష్ణారెడ్డి సంఘం జిల్లా సీనియర్ నాయకులు శ్రీనివాస్, దేవరకొండ డివిజన్ అధ్యక్షుడు గాదే గిరిధర్‌రావుల అధ్యక్షతన కొండమల్లేపల్లి మండల విలేకర్ల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమం, అభివృద్ధి, హక్కుల పరిరక్షణ కోసం టియుడబ్ల్యూజె ఐజేయు నిరంతరం పోరాటం చేస్తుందన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ముందు ఉంటుందన్నారు. అనంతరం కొండమల్లేపల్లి మండల విలేకర్ల సమావేవానికి మొదటి సారి జిల్లా నుండి వచ్చినందుకు జిల్లా అధ్యక్షులు గార్లపాటి కృష్ణారెడ్డి, జిల్లా నాయకులు శ్రీనివాస్, డివిజన్ అధ్యక్షులు గాదె గిరిధర్ రావులకు ప్రెస్ అసోసియేషన్ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.  ఈ సమావేశంలో మండల విలేకర్లు దుండిగళ్ల అశోక్, ఏరుకొండ రాము, మడ్ల శ్రీనివాస్‌రెడ్డి, బొడ్డుపల్లి ముత్యాలు, నంద్యాల వెంకటేశ్వర్లు, బూడిద శ్రీనివాస్ యాదవ్, సయ్యద్ పాషా, ఖాజా మోహినోద్దీన్, చేపూరి కార్తీక్, పెద్దిశెట్టి మహేందర్, శేఖర్, కుంభం గిరి, ఎండి ఖాధర్, ఖదీర్, రమావత్ సేవా నాయక్, భూతరాజు సైదులు, గుమ్మడవెల్లి జనార్ధన్, తోటపల్లి శ్రీనివాస్, కుంభం యాదగిరిగౌడ్, కుందారపు సాయిబోడ అశోక్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.ర

## తీన్మార్ మల్లన్న గెలుపు పట్ల రాజాపేటలో సంబరాలు

*రాజాపేట ప్రభాతవార్త:*



రాజాపేట మండల కేంద్రంలో తీన్మార్ మల్లన్న అలియాస్ నవీన్ కుమార్ ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎమ్మెల్యేగా గెలవడంతో ఆదివారం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. సంబరాలు జరుపుకున్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ శిక్షణ తరగతులను విజయవంతం చేయాలి

*అడ్డగూడూరు ప్రభాతవార్త:*



యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలో జూన్ 18,19,20వ తేదీల్లో దళిత హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో నిర్వహించే సంఘం రాష్ట్ర రాజకీయ శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా నాయకులు ఉప్పుల శాంతి కుమార్ కోరారు. ఆదివారం మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో కరపత్రం ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు ఎలిజాల ప్రవీణ్, బాలెంల నరేష్, చిప్పలపల్లి చరణ్, చిప్పలపల్లి ధనుష్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## 21వ సారి అన్నదాత పాల చైర్మన్‌గా ఎన్నికైన ఆర్కాల గాల్ రెడ్డి

*రాజాపేట ప్రభాతవార్త:*

రాజాపేట మండం చల్లూరు గ్రామంలోని మదర్ డైరీ పరిధిలోని అన్నదాత పాలసొసైటీ చైర్మన్‌గా ఆదివారం 21వ సారి ఆర్కాల గాల్ రెడ్డి ఎన్నికయ్యారు. నూతన డైరెక్టర్లుగా దర్మ యాదగిరిరెడ్డి, దొడ్డి కృష్ణలు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా డైరెక్టర్లు వారిని అభినందించి సత్కరించారు.






తిరుమలగిరి, మోత్కూర్, శాలిగౌరారం, అడ్డగూడూరు, నాగారం

## బీజేపీ శ్రేణుల సంబరాలు

*మోత్కూర్,ప్రభాతవార్త:*



బీజేపీ మోత్కూర్ పట్టణ శాఖ అధ్యక్షులు పోచం సోమయ్య ఆధ్వర్యంలో ఆదివారం ప్రధాని నరేంద్ర మోదీ మూడోసారి ప్రధానమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తున్న సందర్భంగా అంబేద్కర్ చౌరస్తా వద్ద బాన సంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేసి విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు గౌరు శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు పోచం సమయ్య మాట్లాడుతూ.. నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశంలో అన్ని వర్గాలకు న్యాయం చేసే విదంఆ ప్రపంచంలోనే భారతదేశానికి ఒక అగ్రగామి దేశంగా తీర్చిదిద్ది మంచి పేరు తీసుకొస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఏనుగు జితేందర్ రెడ్డి, సజ్జనం మనోహర్, చేకూరి మల్లేశం, ముత్తినేని తిరుమలేష్, మామిడాల రాకేష్, టంగుటూరి వెంకన్న, మరాటి అంజయ్య, జినుకల దశరధని, లిగొండ మత్స్యగిరి తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

*అడ్డగూడూరు ప్రభాతవార్త:*




మండలంలోని బొడ్డుగూడెంలో ఇటీవల మృతి చెందిన బాధిత కుటుంబాలను ఆదివారం మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ పరామర్శించి ఓదార్చారు. బొడ్డుగూడెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త జక్కుల వసంతరావు, అదే గ్రామానికి చెందిన జాగటి పున్నయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించారు.. విషయం తెలుసుకొని మాజీ ఎమ్మెల్యే వారి ఇంటికి వెళ్ళి మృతుల చిత్రపటానికి పూలమాలవేసి కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆయన వెంట ఎంపీపీ అంజయ్య, మండల అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మన్ వెంకటేశ్వర్లు, గ్రామ శాఖ అధ్యక్షులు రేకల ఇమ్మానియేల్, నాయకులు వెంపాల నర్సిరెడ్డి, పాలబిందెల వెంకన్న, చుక్క బాబు, నగేష్ నాయుడు, నవీన్, కిరణన, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం ప్రాణదానంతో సమానం

## -మార్వాడి యోమంచ్ ఆధ్వర్యంలో రక్తదాన శిభిరం

## -ఇంచార్జ్ సూపరింటెండెంట్ జగదీశ్వర్

మహబూబాబాద్, ప్రభాతవార్త

పట్టణంలోని మార్వాడి బజార్‌లో యోమంచ్ ఆధ్వర్యంలో ఆదివారం రక్తదాన శిభిరం నిర్వహించినట్లు జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ఇంచార్జ్ సూపరింటెండెంట్ డాక్టర్ జగదీశ్వర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనుకోకుండా ప్రమాధాలు జరిగినప్పుడు,రక్తహీనత సమయంలో బ్లడ్‌బ్యాంకులు ఎంతగానో ఉపయోగపడుతాయని అన్నారు. రక్తదానం చేసినవారు ఎందరో ప్రాణాలను కాపాడిన వారు అవుతారన్నారు. రక్తదానం ప్రాణదానంతో సమానం అన్నారు. ఈ మేరకు మార్వాడి బజార్‌లో 30మంది రక్తదానం చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారికి ప్రశంస పత్రాన్ని అందజేయడం జరిగిందన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న



వారికి రక్తం ఎంతో అవసరం అవుతుందని సేకరించిన రక్తాన్ని నిల్వచేసి అవసరమైన వారికి అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ రక్తదాన శిభిరంలో మార్వాడి సంఘం నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

# హోటళ్ళకు నోటీసులు సరే..!

## -పరకాలలో పారిశుద్ధ్యం ఏదీ?

పరకాల-ప్రభాతవార్త:

పరకాల పురపాలక సంఘం పరిధిలోని హోటళ్ళు,రెస్టారెంట్లు,ఫాస్ట్‌ఫుడ్ సెంటర్‌లకు శుక్రవారం కమిషనర్ నోటీసులు జారీ చేశారు.ముఖ్యంగా నిర్వాహకులు తమ ప్రాంతంలో పరిశుభ్రత,పారిశుద్ధ్య చర్యలు తప్పనిసరిగా తీసుకోవాలని 2019 నాటికి తెలంగాణ పురపాలక సంఘాల చట్టం ప్రకారం నోటీసులు అందించారు.ఆహార పదార్ధాలపై ఈగలు వాలకుండా చర్యలు చేపట్టాలని సూచించారు.అలాగే ఈగలు రాకుండా ఫినాయిల్‌తో పరిసరాలను శుభ్రం చేసుకోవాలన్నారు.ఇదంతా సరే పరకాల పురపాలక వీధుల్లో సైడు కాల్వలు శుభ్రం చేసే దాఖలాలున్నాయా?ఆ డ్రైనేజీల్లో మురికి నీరు ప్రవహిస్తోందా? ఆ కాల్వల్లో బ్లీచింగ్ చల్లుతున్నారా? అంటే అది లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.పట్టణమంతా పూర్వం నిర్మించిన సైడు కాల్వలు శిథిలమైపోయి ఏ ఇంటి బురద ఆ ఇంటి వద్దనే మురికి కూపంగా సాక్షాత్కరిస్తుంటుంది.కొన్ని వీధుల్లో డ్రైనేజీలను ఏకంగా మూసివేసి కబ్జా చేసినా పురపాలకులకు కనిపించదు.ఆయా సైడు కాల్వల మురికి గుంటల్లోంచి చెత్తను తొలగించి రోడ్డుమీద వేస్తారు.వారం రోజులైనా దానిని శుభ్రం చేసే నాధుడే ఉండడు.ఆ వీధిలో నడిచేవారు ముక్కు మూసుకుని పోవాల్సిన దుస్థితి ఉంటుంది.హోటళ్లు, రెస్టారెంట్లు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్ వారు తడి,పొడి చెత్త వేరు చేసి ట్రాక్టర్‌లకు గానీ ఆటోలకు గానీ అందించాలని ఆదేశించారు.వారు హోటళ్ల ముందుకు వచ్చినప్పుడు చెత్త



వేయడానికి పోతే ఏనాడైనా మాకు మీ వద్ద ఉండే పదార్ధాలు పార్సిల్ కట్టి ఇచ్చారా అని చెత్త మొత్తం వేయకముందే ఆపకుండా వెళ్లిపోతుంటారని పలువురు నిర్వాహకులు తెలిపారు.తినుబండారాల పట్ల పరిశుభ్రత పాటించాల్సిన బాధ్యత ప్రతి నిర్వాహకుడిది.అయితే పురపాలక సంఘం మాత్రం పరకాలలో అందుకు భిన్నంగా వ్యవహరిస్తుండడం పలు ఆరోపణలకు ఆజ్యం పోస్తోంది.

# అలయన్స్ క్లబ్ ఆఫ్ వరంగల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం

## పాల్గొన్న స్థానిక కార్పొరేటర్, కాంగ్రెస్ నాయకులు

పోచమ్మ మైదాన్, ప్రభాతవార్త

ప్రజలకు వైద్యసేవలు అందించే లక్ష్యంగా అలయన్స్ క్లబ్ ఆఫ్ వరంగరల్ అధ్యక్షులు దోమల నాగేందర్ ఆధ్వర్యంలో శరత్ మాక్సి విజన్ లేజర్ ఐ హస్పిటల్, ఆపోలో ఫార్మసీ వారి ద్వారా ఆదివారం 12వ డివిజన్‌లోని డాక్టర్స్ కాలనీ-2 పరిధిలోల బూర కనకయ్య కాలనీ వీవర్స్ కాలనీ పరిధిలోని కమ్యూనిటీ హాల్‌లో ఉచిత కంటి పరీక్ష, ఉచిత బిపి, షుగర్ పరీక్షలు నిర్వహించారు. కాలనీ వాసులకు ఆరోగ్య సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ శిబిరంలో సుమారు 350 మంది కంటి పరీక్షలు, షుగర్ టెస్టులు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో 12వ డివిజన్ కార్పొరేటర్ కావటి కవితారాజు యాదవ్‌తో కలిసి అసోసియేషన్ ఆఫ్ అలయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ వరంగల్ జిల్లా 192 గవర్నర్ ఆలై చిప్ప వెంకటేశ్వర్లు హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయన్స్



క్లబ్ ఆఫ్ వరంగల్ ద్వారా పేదలకు వివిధ రకాల ఉచివ ఐద్య సేవలు అందిస్తున్నారని ఇలాగే ఇటువంటి జనహితమైన కార్యక్రమాలు, మెడికల్ క్యాంపులు తదితర సామాజిక కార్యక్రమాల్లో సేవలందిస్తున్న అధ్యక్షులు దోమ నాగేందర్‌ను, శరత్ మాక్సి విజన్ హస్పిటల్స్ మల్లయ్య, వారి సిబ్బందినిఅభినందించారు. ఈ కార్యక్రమంలో ఆలయన్స్ క్లబ్ లీడర్స్, వైస్ గవర్నర్ పెండెం మానస, పెంట కుమార్, గజ్జెల ఓంకార్ లింగం శాస్త్రి, అడెపు రవి, బైరి నర్సయ్య, ఎండి దస్తగిరి, పరికిపండ్ల రాంబాబు, కాలనీ అధ్యక్షులు బండారి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ఈ రహదారికి మోక్షమెప్పుడు

## -పట్టించుకోని పాలకులు -ఇబ్బంది పడుతున్న ప్రజలు

## -ఏళ్ల తెరబడి నెరవేరని కళ

ప్రభాతవార్త- దుగ్గొండి:

రాష్ట్ర ప్రభుత్వం రవాణా సౌకర్యాన్ని మెరుగు పరచడం కోసం ప్రతిష్టాత్మకంగా అన్ని చోట్ల పక్కా రహదారులను నిర్మించే ప్రక్రియ చేపట్టినప్పటికి కొంత మంది అధికారులు పాలకుల నిర్లక్ష్యంతో రహదారులు పక్కా రహదారులకు నోచుకోకుండా అలాగే కనిపిస్తున్నాయి. ఇలాంటి సంఘటన మండలంలోని మైసంపల్లి శివారు నుండి ఆత్మకూరు మండలం నీరుకుల్లకు వెళ్లే ప్రధాన రహదారి నాటి కాకతీయుల కాలంలో ఏర్పాటు చేసిందని ఇక్కడి ప్రజలు చెబుతుంటారు. ఈ నేపథ్యంలో ఈ రహదారి వెంట వెళ్లడానికి ఇరు గ్రామాల పరిసర గ్రామాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మైసంపల్లి సమీపంలోని రెండు చోట్ల చిన్నపాటి వంతెనను నిర్మించాల్సి ఉండగా మరోచోట లోలెవల్ కాజ్వే ఏర్పాటు చేయాల్సి ఉంది. ఈ ప్రాంతం నర్సంపేట నియోజకవర్గంలో ఉండగా పరకాల నియోజకవర్గం ఆత్మకూరు మండలం నీరుకుల్ల సమీపంలోని



గతంలో ఉన్న వాగుపై భారీ వంతెన నిర్మించారు. మిగతా నియోజకవర్గం పరిధిలోని వంతెనను నిర్మించకపోవడంతో ఈ రహదారి గుంతలు, బురదమయంగా మారుతుంది. ఈ దారి వెంట నడవటానికి వీలులేకుండా ఉండటంతో పాటు వాహనాలు వెళ్లాలంటే నరక యాతన పడాల్సిందే అని సమీప గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ రహదారిపై సంబంధిత అధికారులు పాలకులు దృష్టి పెట్టకపోవడంతో ఏళ్లు గడిచినా ఈ సమస్యకు పరిష్కారం దొరకడం లేదని వాపోయారు. ఈ రహదారి పక్కా రహదారిగా మారి ప్రజల సౌకర్యం తీరేదెప్పుడు, దీనికి మోక్షమెప్పుడని పరసర గ్రామాల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు దృష్టి పెట్టి పక్కా రహదారి ఏర్పాటు చేయడంతో పాటు అవసరం ఉన్న చోట వంతెన నిర్మించి ప్రజలకు సౌకర్యం కల్పించాలని సమీప గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

# నేటి నుండి సునీత పిల్లింగ్ స్టేషన్లో సిఎన్‌జి సేవలు

గణపురం, ప్రభాతవార్త



మండలంలోని చెల్పూర్ సునీత ఫిల్లింగ్ స్టేషన్ లో సోమవారం నుండి అధికారికంగా కార్లు ఆటోల సౌకర్యార్థం సిఎన్‌జి గ్యాస్ సేవలు ప్రారంభం కానున్నాయి. మెగా కంపెనీ ఆధ్వర్యంలో గ్యాస్ సేవలు వాడుకలోకి రానున్నాయి. గతంలో గ్యాస్ వినియోగించే వాహనాలు వరంగల్ వెళ్లాల్సి వచ్చేది జయశంకర్ జిల్లాలో మొట్టమొదటిసారిగా సునీత ఫిల్లింగ్ స్టేషన్ ను ఎంపిక చేసి గ్యాస్ సేవలను ప్రారంభించనున్నారు. దీంతో వాహనదారులకు ఎంతో మేలు కలుగుతుందని సునీత ఫిల్లింగ్ స్టేషన్ నిర్వాహకులు లక్కం ప్రభాకర్ తెలిపారు. ఈ అవకాశాన్ని వాహనదారులు సోమవారం నుండి సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# గుట్టుచప్పుడు లేకుండా గుట్కాయ స్వాహా!

## -బ్లాకులో గుట్కా - అంబర్‌లు


## -పోగాకు ఉత్పత్తులపై నిర్ధిటటేదీ?

పరకాల-ప్రభాతవార్త :

పోగాకు ఉత్పత్తులైన గుట్కా,అంబర్ లాంటి విక్రయాలపై నిషేదం విధించనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది.అలా ప్రకటించిందో లేదో గుట్కా,అంబర్‌ల డీలర్ విక్రేతలు తమ వద్ద ఉన్న సరుకును రహస్య ప్రదేశాలకు తరలించి వేశారు.వ్యసన పరులు వాటి కోసం గల్లీ గల్లీ తిరుగుతున్నారు.ఆ గుట్కాల డీలర్ విక్రేతలు చిల్లర వ్యాపారులు బ్లాకులో విక్రయిస్తుండడంతో వ్యసన పరులకు అధిక ధరలకు విక్రయించాల్సి వస్తోంది.రూ.10 ఉన్న గుట్కా రూ.15 అయింది.అలాగే అంబర్ ప్యాకెట్ రూ.15 ఉన్నది రూ.20కి చేరింది.కొన్ని గ్రామాల్లో,ప్రాంతాల్లో వాటికంటే కూడా ఎక్కువ ధరకు విుయిస్తున్నట్లు సమాచారం.అలాగే పాన్‌లలో వాడే జర్దా కూడా పోగాకు ఉత్పత్తియే కాబట్టి దానిని రహస్యంగా ఉంచి పాన్ బిడా కట్టి ఇస్తున్నారు.ఈ క్రమంలో పోగాకు పంట సాగకు కూడా నిషేదం ఉంటుందేమోననే సందేహాలు వ్యక్తం అవుతున్నాయి.కొన్ని ప్రాంతాలలో రైతులకు ప్రధాన సాగు అయిన పోగాకు పంట అనేక దేశాలకు సైతం ఎగుమతి అవుతుంది.అలాంటిది పొగాకు ఉత్పత్తులపై నిషేధం విధించడం ఎంతవరకు సమంజసమనే సవాళ్ళు ఎదురయ్యే అవకాశాలు లేకపోలేదు.గుట్కా లాంటి పొగాకు ఉత్పత్తుల కంటే యువతను పెడదోవ పట్టిస్తున్న డ్రగ్స్ మహమ్మరి ఇంకా భయంకరమైంది.సంపన్నులు రేవ్ పార్టీల పేరుతో డ్రగ్స్ తీసుకుంటూ జల్సాలు చేస్తున్నారు.యథేచ్ఛగా పేదోళ్ల వ్యసనంపై గురియా? సంపన్నులు కాదా? అని గ్రామీణ ప్రాంత గుట్కా వ్యసన పరులు ప్రశ్నిస్తున్నారు.

# ఉద్యమకారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలి


చెన్నారావుపేట, ప్రభాతవార్త



ఉద్యమ కారులకు ఇచ్చినటు వంటి హామీలను ప్రభుత్వం నెరవేర్చాలని ఈ రోజు తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం మండల కమిటీ అధ్యక్షుడు ఉప్పు నూతుల లింగమూర్తి అన్నాడు. రాష్ట్ర ఉద్యమ కారుల ఫోరం అధ్యక్షులు డా.చీమ శ్రీనివాస్ పిలుపుమేరకు. లింగమూర్తి అధ్యక్షతన ఆదివారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్యమంత్రి గౌరవ రేవంత్‌రెడ్డి ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు వెంటనే అమలు పరచాలని కోరారు. ఎన్నికల కోడ్ ముగిసినందున ఉద్యమకారుల హామీలపై దృష్టి సారించాలని మేనిఫేస్టోలో పొందుపరిచిన విధంగా 250 గజాల ఇంటి స్థలంతో పాటు నెలకు 30 వేల గౌరవ వేతనం లేదా పెన్షన్ ద్వారా ఉద్యమకారులకు సముచిత గౌరవం ఇవ్వవల్సిందిగా ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు మల్లాడి వీరారెడ్డి, జిల్లా కార్యదర్శి కౌడగాని రాజీరు, గౌరవ అధ్యక్షులు వీరసింగ్, మండల కార్యదర్శి మెడికల్ లక్ష్మణ్‌రెడ్డి, కోశాధికారి సింగారపు సునీల్‌కుమార్, బానోతు గణేష్, నూకల ముత్తయ్య, శీలం రాజు, మైదం పోశాలు తదితరులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడ మార్కెట్ కమిటీ బిసిలకు అందని ద్రాక్షేనా?

## జనాభాకి అనుగుణంగా రిజర్వేషన్ ప్రకటించాలి




**మిర్యాలగూడ, జూన్ 9 ప్రభాతవార్త**

ఉమ్మడి నల్లగొండ జిల్లాలోనే వ్యవసాయరంగంలో అగ్రగామిగా ఉన్న మిర్యాలగూడ రాజకీయ చైతన్యవేదికగా నిలిచింది. వ్యవసాయంతో పాటు వ్యాపార, వాణిజ్యరంగాల్లో తనదైన ముద్రవేసుకున్న మిర్యాలగూడ వ్యవసాయ మార్కెట్ అత్యధికఅదాయ మార్గాలకు నెలవయ్యింది. మిర్యాగూడ వ్యవసాయ మార్కెట్ కమిటి అవిర్భావం నుండి నియమిత చైర్మన్ పదవుల్లోబిసిలకు తగిన ప్రాధాన్య లేదనేది అ సామాజిక వర్గం అవేదన. ఓట్లు మావి సీట్లు మీవే అన్న చందంగా ప్రస్తుత రిజర్వేషన్‌కాలంలో సుమారు 18 ఏళ్ల నుండి బిసిలకు చైర్మన్ పదవి దక్కలేదు. మాడ్గులపల్లి, వేములపల్లి, మిర్యాలగూడ, దామరచర్ల, అడవిదేవులపల్లితో పాటు త్రిపురారంలోని కొంత భాగం మిర్యాలగూడ వ్యవసాయ మార్కెట్‌కమిటి పరిధిలో ఉన్నప్పటికీగత ప్రభుత్వం ప్రకటించిన మార్కెట్ కమిటి చైర్మన్ రిజర్వేషన్లలో ఏనాడు అ పదవిని బిసిలకు కేటాయించలేదని విమర్శలు వస్తున్నాయి. మార్కెట్ కమిటి పరిధిలోని పలు మండలాల్లో బిసిలకు పట్టున్న సమర్థవంతమైన నాయకత్వం ఉన్నప్పటికీ, చైర్మన్ పదవి రిజర్వేషన్లలో బిసిలకు అన్యాయం జరిగిందని బలమైన బిసి నాయకులు అవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపైబ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్ మాట్లాడుతూ సామాజిక, రాజకీయ రంగాల్లో చైతన్యవంతులైన బిసిలకు చైర్మన్ పదవిని చేపట్టేందుకు సమర్థవంతులైన నాయకులు ఉన్నారన్నారు. అధికార కాంగ్రెస్ పార్టీ మిర్యాలగూడ నియోజకవర్గంలో క్షేత్రస్థాయిలో పటిష్ట పరిచి, గత శాసనసభ, పార్లమెంట్ ఎన్నికల్లో ఉమ్మడి దామరచర్ల మండలంలో పార్టీకి అత్యధిక మెజార్టీ సాధించడంలో క్రియాశీలక పాత్ర పోషించిన తమకు మార్కెట్ కమిటి చైర్మెప్ పదవి అవకాశం కల్పించాలని కోరుతున్నారు.

# వైభవోపేతంగా లక్ష్మి నరసింహ కళ్యాణ వేడుకలు

## పోటెత్తిన వేలాది భక్తజనం

## ముగిసిన సాయి సన్నిధి వార్షికోత్సవ వేడుకలు

## కళ్యాణ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి

**చింతపల్లి, 9జూన్, ప్రభాతవార్త:**

చింతపల్లి మండల కేంద్రంలో కొలువై మరో షిరిడిగా శ్రీ సాయి సన్నిధి దేవాలయ 17వ వార్షికోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా మొదలై ఆదివారం నాటికి ముగిసాయి.వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా శ్రీలక్ష్మి నరసింహ కళ్యాణ వేడుకలు ఘనంగా నిర్వహించారు.వేలాది భక్తులు తండోపతండాలుగా హాజరై స్వామివారిని దర్శించుకుని,కళ్యాణ వేడుకలలో తిలకించారు.ఈ వేడుకలలో నాగార్జున సాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్‌రెడ్డి పాల్గొన్నారు. సాయి దేవాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ సిబ్బంది వారికి ఘన స్వాగతం పలికి శాలువాతో సత్కరించి బాబా చిత్రపటాన్ని అందజేశారు.మూడవరోజు కార్యక్రమాలలో భాగంగా మంటపారాధనలు,మూలమంత్రసంపుటీకరణ సహిత విజయ చాముండేశ్వర హోమము,పూర్ణాహుతి,శ్రీ సాయినాధునికి మహాబలాభిషేకము,అష్టోత్తరశత కలశాల మంత్రజలముతో అభిషేకం,యాదాద్రి లక్ష్మినరసింహస్వామివారి కళ్యాణమహోత్సవంయాదాద్రి క్షేత్రప్రధాన అర్చక స్వాముల వేదమంత్ర పఠనముతో,అంగరంగ వైభవంగా నిర్వహించారు.అనంతరం స్వామివారి తీర్థ ప్రసాదాలు భక్తులకు అందజేసి మహాన్నదాన కార్యక్రమం నిర్వహించారు.అంగరంగ వైభవంగా సాయి పల్లకి సేవ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి చైర్మన్ మంచికంటి ధనుంజయ, కోశాధికారి ఊరె కృష్ణయ్య,ప్రధాన కార్యదర్శి కోమిరిశెట్టి వెంకటయ్య, కుంభం పుల్లారెడ్డి, తడకమళ్ల శ్రీనివాస్,వేద పండితులు,చండి ఉపాసకులు కొడకండ్ల శ్రీరామ్ శరన్ శర్మ,బ్రహ్మశ్రీ చానగొండ శివ కిరణ్‌శర్మ,ఆలయ పూజారులు,వివిద ప్రాంతాంలనుంచి విచ్చేసిన భక్తులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలపై ఆత్మ పరిశీలన

## మెజార్టీ రాలేదని ఆరా తీయడంతో వెలుగులోకి వచ్చిన పైసల పంచాయతీ

## అభ్యర్థి వద్ద కొంత మొత్తంలో వసూలు చేసిన ఓ యూట్యూబ్ ఛానల్ జర్నలిస్టు

## మల్లన్న టీంకు దొరికిన సదరు వ్యక్తి

## సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తున్న వైనం

**నల్లగొండ అర్బన్, ప్రభాతవార్త :**

నల్గొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఉప ఎన్నికల తీవ్ర ఉత్కంఠం మధ్య కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న, బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డి మధ్య హోరాహోరీ పోరు నడిచింది. నల్గొండ పట్టణంలో దుప్పలపల్లి గిడ్డంగులో ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలపై గత మూడు రోజుల లెక్కింపులో రెండవ ప్రాధాన్యత ఓట్లుతో కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న విజయకేతనం ఎగురవేశారు. కాంగ్రెస్ అభ్యర్థి ప్రాబల్యం కలిగిన నల్గొండ, ఖమ్మం, వరంగల్ జిల్లాలలో ఎమ్మెల్సీ అభ్యర్థి మొదటి ప్రాధాన్యత ఓట్లుతోనే గెలవాల్సి ఉన్న నల్గొండ అసెంబ్లీ పరిధిలో పట్టభద్రులు ఓటును కాంగ్రెస్‌కు రెండవ ప్రాధాన్యత ఓట్లు వేశారు. దీంతో నల్గొండ నియోజకవర్గంలో ఎమ్మెల్సీ ఉప ఎన్నిక ఫలితాలపై కొత్త పంచాయతీ తెరలేపింది. ఆ ఫలితాల తీరుపై పట్టభద్రుల ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఆత్మ పరిశీలనలో పడ్డారు. మొదటి ప్రాధాన్యతలోనే విజయం సాధిస్తానని ధీమాలో ఉన్న మల్లన్నకు నల్గొండ నియోజకవర్గం నుంచి మెజార్టీ రాకపోవడంతో అసలు పైసల పంచాయతీ వెలుగులోకి వచ్చింది. నల్గొండ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా పట్టభద్రులకు డబ్బులు ఇస్తానని నమ్మబలికి కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న వద్ద ఓ యూట్యూబ్ ఛానల్ జర్నలిస్టు కొంత మొత్తంలో వసూలు చేసినట్లు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. సదరు కాంగ్రెస్ అభ్యర్థి దగ్గర వసూలు చేసిన డబ్బులను పట్టభద్రులకు ఇవ్వకుండానే ఆ జర్నలిస్టు అజ్ఞాతంలోకి వెళ్ళాడు. అజ్ఞాతంలోకి వెళ్ళిన జర్నలిస్టును దొరక పట్టేందుకు మల్లన్న టీం రంగంలోకి దిగి సదరు జర్నలిస్టును పట్టుకుని చితక బాధినట్లు సమాచారం. మల్లన్న వద్ద తీసుకున్న డబ్బులు తిరిగి ఇవ్వాలని జర్నలిస్టులపై మల్లన్న టీం సభ్యులు ఒత్తిడి చేస్తున్నట్లు వినికిడి. అభ్యర్థి వద్ద తీసుకున్న డబ్బులు పట్టభద్రులకు ముట్ట చెప్పినట్లు జర్నలిస్టు చెబుతున్న వైనం. ఇట్టి విషయంపై నిజనిర్ధారణ ఏమిటో తెలియాల్సి ఉంది.

**-పైసలు పంచకపోవడమే కొంపముంచిందా ...?**

గతంలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలలో రెండవ స్థానంలో ఉన్న తీన్మార్ మల్లన్న నేడు జరిగిన ఉప ఎన్నికల్లో రాష్ట్రంఒ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ఉమ్మడి మూడు జిల్లాలలో కాంగ్రెస్ పార్టీ బలంగా ఉంది. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఉన్న తీన్మార్ మల్లన్న మొదటి ప్రాధాన్యత ఓట్లతోనే విజయం సాధిస్తానన్న ధీమాలో ఉన్న అది సాధ్యపడలేదు. నల్గొండ నియోజకవర్గంలో ఒక్క యూట్యూబ్ ఛానల్ జర్నలిస్టు చేసిన మోసంతోనే రెండో ప్రాధాన్యత ఓట్లుతో మల్లన్న విజయాన్ని వెతుకున్నారు. ఓ యూ ట్యూబ్ ఛానల్ రిపోర్టర్‌ను కాంగ్రెస్ అభ్యర్థి నమ్మడంతోనే మొదటి ప్రాధాన్యత ఓటుతో గెలవాల్సి న మల్లన్న టీఆర్ఎస్ అభ్యర్థి రాకేష్‌రెడ్డి మధ్య జరిగిన పోరులో రెండవ ప్రాధాన్యత ఓటుతో కాంగ్రెస్ గట్టెక్కింది.

# రహదారుల పనుల్లో నాణ్యత లేకుంటే అధికారులపై చర్యలు

## హుజూర్‌నగర్ రింగ్ రోడ్డు పనులకు త్వరలో పూర్తి చేస్తాం

## ఎక ్కడ కూడా లో వోల్టేజి సమస్య, విద్యుత్ కోతలు ఉండకూడదు

## త్వరలో నూతన రేషన్ కార్డుల జారీ .. రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం అందిస్తాం

## హుజూర్‌నగర్‌లో రోడ్లు, భవనాలు, పంచాయితీరాజ్, విద్యుత్ శాఖ అధికారులతో పనులపై సమీక్ష

## రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్త్‌మ్‌కుమార్‌రెడ్డి

**హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 9 ప్రభాతవార్త**

కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాల్లో చేపట్టబోయే రహదారి పనుల్లో నాణ్యత లేకుంటే అధికారులపై, కాంట్రాక్టర్లపై చర్యలు ఉంటాయని పనుల విషయంలో ఎక్కడా కూడా రాజీ పడకుండా నాణ్యతా ప్రమాణాలతో చేపట్టాలని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్త్‌మ్‌కుమార్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ఆదివారం హుజూర్‌నగర్‌లోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో కోదాడ శాసనసభ్యురాలు నలమాద ఉత్తమ్ పదా ్మవతిరెడ్డితో కలిసి రోడ్లు, భవనాలు, పంచాయితీరాజ్, విద్యుత్ శాఖ అదికారులతో రెండు నియోజకవర్గాల్లో చేపట్టే పనులు, ప్రస్తుతం జరుగుతున్న పనులు, అలాగే కొత్త పనుల ప్రతిపాదనపై శాఖల వారీగా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ పంచాయితీరాజ్ శాఖ ద్వారా రెండు నియోజకవర్గాల్లో కొత్త పనులు, రెన్యువల్ పనులకు రూ.124.65 కోట్ల నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. నియోజకవర్గాల్లో త్వరలో చేపట్టే పిఆర్ పనులలో ఎక్కడా కూడా అవినీతి లేకుండా నాణ్యతా ప్రమాణాలతో ఉండాలని, నిర్దేశించిన సమయానికి పనులు పూర్తి చేయాలన్నారు. అలాగే ఆర్ అండ్ బి శాఖ దా ్వరా హుజూర్‌నగర్ నియోజకవర్గంలో 35 రహదారుల నిర్మాణం కొరకు రూ.267 కోట్లు, కోదాడ నియోజకవర్గంలో 7 పనులకు రూ.156 కోట్లు మంజూరు చేశామని ఈ సందర్భం గా మంత్రి తెలిపారు. హుజూర్‌నగర్, కోదాడలలో ఆర్‌అండ్‌బి వసతి గృహాలను నూతనంగా అబివృద్ధి చేసేందుకు రూ.15 కోట్లు మంజూరు చేశామన్నారు. హు జూర్‌నగర్ ఆర్ అండ్‌బి రహదారి, ఎంపిడివో కార్యాలయం ముందు భాగంలో నూతన దుకాణాల సముదాయాన్ని నిర్మించేందుకు ప్రతిపాదనలు రూపొందించాలని సంబందిత అధికారులను ఆదేశించారు. విద్యుత్ శాఖకు సంబంధించి రెండు నియోజకవర్గాల్లో రెండు పవర్ ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటుకు రూ. 15 కోట్లు, అలాగే రెండు సబ్ స్టేషన్ల ఏర్పాటుకు రూ. 5 కోట్లు మంజూరు చేశామని అన్నారు. అదేవిదంగా లో వోల్టేజి సమస్య పరిష్కారానికి అదనపు ట్రాన్స్‌ఫార ్మర్ల ఏర్పాటుకు రూ.1.8 కోట్లు, విద్యుత్ కెపాసిటి పెంచుటకు రూ.1.7 కోట్లు మంజూరు చేశామని మంత్రి తెలిపారు. ఈ ప్రాంతంలో ఎక్కడ కూడా లో వోల్టేజి సమస్య ఉత్పన ్న ం కాకుండా చూడాలని సంబందిత అదికారులను ఆదేశించారు. అలాగే 133 కెవి ఇంటర్ లింకింగ్ లైన్ కొరకు రూ.1.92 కోట్లు మంజూరు చేయడం జరిగిందని స్పష్టం చేశారు. రైతులకు, గృహాలకు నాణ్యమైన విద్యుత్ నిరంతరం అందించాలని, ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. మేళ్లచెరువు, రామాపురం, కోదాడలలో షాదీఖానా పరిశీలన చేయనున్నట్లు అలాగే స్థానికంగా రింగ్ రోడ్డు పనుల విషయంలో కోర్టు కేసు పరిష్కరించి త ్వరలోనే రింగ్‌రోడ్డు పనులను పూర్తి చేస్తామన్నారు. హుజూర్‌నగర్ టౌన్ హాల్‌ను సర్వాంగ సుందరంగా అన్ని వసతులు ఏర్పాటు చేసి తీర్చిదిద్దుతామని మంత్రి పేర్కొన్నారు. కోదాడ నియోజకవర్గంలో గల మునగాల-కొక్కిరేణి బ్రిడ్జిని త్వరలో శాసన సభ్యురాలితో కలిసి పరిశీలిస్తామని మ ంత్రి పేర్కొన్నారు. నియోజకవర్గాల్లో చేపట్టిన రెండు పథకాల గదుల ఇండ్ల వివరాలు అందజేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అదేవిధంగా కోదాడ, హుజూర్‌నగర్‌లలో వసతి గృహాలకు నిధులు మంజూరు చేయడం త్వరలో పనులు చేపట్టనున్నట్లు, అలాగే సన్న ధాన్యానికి రూ.500 బోనస్ అందించనున్నట్లు మంత్రి తెలిపారు. ఎంపి ఎన్నికలలో రఘువీర్‌రెడ్డిని జాతీయ స్థాయిలో రికా ర్డ్ సృష్టించి 5 లక్షల 60 వేల ఓట్ల మెజార్టీతో గెలిపించారని, హుజూర్‌నగర్‌లో అత్యధికంగా 1 లక్ష 6 వేలు, కోదాడలో 97 వేల మెజార్టీ అందించిన నాయకుల కు, కార్యకర్తలకు, ఓటర్లకు ధన్యవాదాలు తెలుపుతున్నామనా ్నరు. తదుపరి రామస్వామి గుట్ట వద్ద నిర్మించిన మోడల్ కాలనీ పనుల పురోగతిని పరిశీలన చేసి అ ధికారులకు దిశ నిర్దేశం చేశారు. డిసెంబర్ నాటికి పనులు పూర్తి చేసి మండలంలోని పేదలకు నివాస గృహాలు అందిస్తామని ఈ సందర్భంగా అన్నారు. త్వరలో రా ష్ట్రవ్యాప్తంగా కొత్త రేషన్ కార్డులు జారీ చేస్తామని, అలాగే రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం పంపిణీ ప్రక్రియ చేపట ్టనున్నట్లు మంత్రి పేర్కొన్నారు. ఈ కా ర్యక్రమంలో ఆర్ అండ్‌బి ఎస్.సి రాజేశ్వర్‌రెడ్డి, ఈఈ భాస ్కర్‌రావు, డిఈ రమేష్, విద్యుత్ శాఖ ఎస్ఈ పాల్‌రాజ్, డీఈ వెంకటకృష్ణ, పిఆర్.ఎస్.సి రామకృష్ణ, ఈఈ వెంకటయ్య, ఏడిఈలు వెంకన ్న, స క్రునాయక్, వినోద్, ఆర్ ్డవో వి.శ్రీనివాసులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



